بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadr.in

సంపుటి: 10 సంచిక : 37

వార్షిక చందా 600/-రూ॥

11 సెప్టెంబర్ 2025 క్రీ, శ. 11 తబూఖ్ 1404 హి, శ.

18 రబీఉల్ అవ్వల్ 1447 హి,ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాకా! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు

یُرِیۡدُوۡنَ اَنۡ یُّطۡفِـُٔوۡا نُوۡرَ اللّٰہِ بِاَفۡوَاہِہِمۡ وَیَاۡبَی اللّٰہُ اِلَّاۤ اَنۡ یُّتِمَّ نُوۡرَہٗ وَلَوۡ کَرِہَ الۡکٰفِرُوۡنَ ﴿۳۲﴾

**అనువాదం:** వారు అల్లాహ్ తేజస్సును తమ నోటి ఊదులతో ఆర్పివేయాలని చూస్తుంటారు. మరియు అల్లాహ్ (అన్ని ఇతర పనులను) ఖండిస్తుంటాడు. అవిశ్వాసులు ఎంత అయిష్ట పడినప్పటికి అల్లాహ్ తన తేజస్సును పరిపూర్ణం చేయును. **(తౌబఅ:32)**

**అహ్మద్ బేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి కూడ నిబంధనలతో కూడినదేనని మేము పదే పదే ప్రకటిస్తూ వచ్చాము. ..అపకార శపదపు భవిష్యవాణిలో ఒకవేళ ఆ వ్యక్తి వినయ, విధేయతలను ప్రదర్శించిన లేదా భయము నొందినచో ఆ శిక్షను కొంతకాలం వరకు పొడుగించు స్వతంత్రము దేవునికి ఉండునని గుర్తుంచుకోవాలి.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

అహ్మద్ బేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి కూడ నిబంధనలతో కూడినదేనని మేము పదే పదే ప్రకటిస్తూ వచ్చాము. ఆ నిబంధనను గూర్చి కూడ మేము ప్రకటణలలో ప్రచురించాము. “**అయ్యు హల్ మర్అతు తూబి తూబి ఫ ఇన్నల్ బలాఅ అలా అఖిబికి**” ఇవి భవిష్యవాణి పదాలు. ఈ భవిష్యవాణి ఆ మహిళ యొక్క అమ్మమ్మను గూర్చి చేయబడినది. ఈ భవిష్యవాణిని నేను ఒకసారి మౌల్వీ అబ్దుల్లాహ్ గారి సంతానములోని ఒక వ్యక్తికి బహుశా అతని పేరు అబ్దుల్‌రహీం లేదా అబ్దుల్ వాహిద్ కావచ్చును. సమయం కన్న ముందే హోషియార్ పూర్‌లో వినిపించాను. ఈ భవిష్యవాణి పదాల అర్థం ఇట్లు గలదు: ఓ మహిళ! నీవు పాశ్చాత్తాపం పడుము, పశ్చాత్తాపము పడుము. ఎందుకనగా నీ కూతురుకు, నీ కూతురు యొక్క కుమార్తెపై ఒక ఆపద వచ్చును. ఈ భవిష్యవాణిలోనే అహ్మద్ బేగ్ మరియు అతని అల్లుడిని గూర్చి సందేశం ఇవ్వడమైనది. కావున అహ్మద్ బేగ్ నిర్ణీత సమయంలోనే మరణించెను. 1. ఆ విధముగా ఆ మహిళ కూతురుపై ఆపద వచ్చినది. ఎందుకనగా ఆ మహిళ కూతురు అహ్మద్ బేగ్ భార్య. అహ్మద్ బేగ్ మరణంతో వారి బంధువులలో భయం పట్టుకున్నది. వారిలో గల భయం వలన వారి బంధువులలో కొందరు వినయ, విధేయతలతో దుఆ చేయమని వేడుకొనుచు నాకు ఉత్తరములు కూడ వ్రాసిరి. వారిలో గల ఈ భయం, వినయ విధేయతల వలన భవిష్యవాణి ప్రకారం వారిపై వచ్చే ఆపదను అల్లాహ్ తాలా కొంత సమయం వరకు దాటవేసెను. కాని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు అతని మిత్రులను గూర్చి తెల్పిన భవిష్యవాణి మరియు సువార్త వాణులలో ఎక్కడ కూడ వారి మరణానికి సమయాన్ని కేటాయించలేదు. అంతేగాకా దుఆ పదాలలో నేను ఉచ్చరించిన పదాలే గలవు, కాని సువార్తవాణికి చెందిన పదాలు లేవు. ఈ సమయములోనే వారిని అంతమొందించుమని నేనే స్వయముగా దుఆ చేసితిని. అల్లాహ్ తాలా తాను ప్రకటించిన సువార్తకు కట్టుబడి ఉంటాడు గాని, మనము చేసిన దుఆలను అక్షరం పొల్లుపోకుండా నెరవేర్చాలనే విధి దేవుపై ఉండదు. అందువలనే అరబి భాషాలో ప్రచురించబడిన ఆ భవిష్యవాణిలో ఫలాన రోజున లేదా ఫలాన సంవత్సరమున అతను నాశనమగుననే వ్యవదిని గూర్చి తెలుపబడలేదు. అపకార శపదపు భవిష్యవాణిలో ఒకవేళ ఆ వ్యక్తి వినయ, విధేయతలను ప్రదర్శించిన లేదా భయము నొందినచో ఆ శిక్షను కొంతకాలం వరకు పొడుగించు స్వతంత్రము దేవునికి ఉండునని గుర్తుంచుకోవాలి. ఈ అంశంపై ప్రవక్తలందరి అభిప్రాయము మరియు ప్రవక్త సాంప్రదాయమును అనుసరించు వారందరి అభిప్రాయము కూడ ఒకే విధముగా గలదు. ఎందుకనగా అపకార శపదపు భవిష్యవాణి దేవుని వైపునుండి ఒక ఆపదగా వచ్చును కావున, అవి ధాన ధర్మాల వలన ప్రాయశ్చిత్తము, పాశ్చాత్తాపం వలన దూరమవుతుంటాయి. కేవలం వ్యత్యాసమేమనగా, ఒకవేళ దేవుడు రాబోవు ఆపదను గూర్చి ఎవరికి తెలియనీయ కుండా, చివరికి తన ప్రవక్తలకు కూడ తెలియనీయకుండా తన వద్దనే ఆ విషయమును దాచుకున్నచో అప్పుడు ఆ శిక్ష, తప్పిపోని శిక్షఅని అర్థం. ఆ విషయం కేవలం దేవుని వద్దనే గోప్యముగా ఉండును. అలా కాకుండా తన ప్రవక్తలకు తన సువార్త వాణుల ద్వారా ఆ శిక్షను గూర్చి బహిరంగముగా ప్రకటించినచో అది భవిష్యవాణి అనబడును. కావున రాబోవు ఆపద భవిష్యరూపంలో ఉన్నను లేదా కేవలం దేవుని వరకే పరిమితమై యున్నను, ధాన ధర్మాల వలన, ప్రాయశ్చిత్తము వలన దూరమవునని ప్రపంచములో గల మతాల వారందరికి తెలుసు. అందుకే ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు ధాన ధర్మలు చేస్తుంటారు. అలా కానిచో నిష్ప్రయోజన కార్యములు ఎవరు ఎందుకు చేయగలరు. ధాన ధర్మాల వలన, పాశ్చాత్తపము, ప్రాయశ్చిత్తముల వలన రాబోవు ఆపదలు తొలిగిపోవునను నది ప్రవక్తలందరి ఏకాభిప్రాయం. ఈ విషయంలో నాకు గల అనుభవం ఏమిటనగా, కొన్ని సందర్భాలలో దేవుడు నాగూర్చి గాని, నా సంతానమును గూర్చి గాని లేకా నా మిత్రులను గూర్చి గాని ఏదేని ఆపద రాబోవు చున్నదని తెల్పినచో, నేను ఆ ఆపద నుండి కాపాడమని దుఆ చేయగా తదుపరి సువార్త వాణిల ద్వారా ఆ ఆపద తొలిగిపోయినదని సమాధానము నిచ్చును. కావున ఒకవేళ అపకార శపదపు భవిష్యవాణి కూడ నిశ్చయముగా పూర్తి గావింపవలసి యున్నచో నేను అనేక సార్లు అసత్యవంతుడిని అయ్యేవాడిని. ఒకవేళ నా వ్యతిరేకులకు. దుశ్చర్యలకు పాల్గొను వారికి, ఇలా నిందించుటకు ఇష్టపడువారికి వారు కోరుకున్నచో ఇలాంటి అనేక భవిష్యవాణులను, ఆ తరువాత వాటి ఖండనలను గూర్చిన ఆధారాలు ఇచ్చుటకు నేను సిద్ధముగా ఉన్నాను. మన ఇస్లామీ విశ్లేషణలలో మరియు బైబిల్‌లలో కూడ ఇలా వ్రాయబడి యున్నది. ఒక చక్రవర్తిని గూర్చి అతని జీవితం కేవలం 15 రోజులలోనే ముగుయునని ఆ కాలపు ప్రవక్త ఒక భవిష్యవాణిని చేసెను. ఆ రోజు రాత్రియంతయు ఆ చక్రవర్తి రోదించుచు దైవ సన్నిధిలో ప్రాదేయపడెను. అందుకు అల్లాహ్ తాలా మరుసటి రోజు ఆ ప్రవక్తకు దైవవాణి ద్వారా ఆ చక్రవర్తి యొక్క జీవితంను 15 రోజుల నుండి 15 సంవత్సారాలకు మార్చబడినదని తెలుపెను. నేను తెల్పిన ఈ కథ మన గ్రంథాలలో, యూదుల మరియు క్రైస్తవుల గ్రంథాలలో గలదు. ఇప్పుడు మీరే చెప్పండి, ఆ చక్రవర్తి జీవితం కేవలం 15 రోజులే మిగిలియున్నది. 15 రోజుల తదుపరి అతడు తప్పక మరణించునని ఖచ్చితముగా తెలిపిన ఆ ప్రవక్త భవిష్యవాణి అసత్యమైనదనబడునా?. అపకార శపదపు భవిష్యవాణులను రద్దుచేయు పరంపరను కొనసాగించినందున మనపై దేవుని ఉపకారము అనంతముగా కలదు. ....

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) “ నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది” అని అన్నారు.

■ హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక పనిమీద నన్ను పంపించారు. నేను వెళ్ళాను. నేను ఆ పనిని పూర్తి చేసుకొని వచ్చాను. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరుకొని సలాంను తెలుపగా, హుజూర్ (స) నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సులో కల్గిన ఆలోచనలు అల్లాహ్‌కే తెలియును. నేను నా మనస్సులో “ నేను ఆలస్యం చేసినందుకే బహుశా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపట్ల కోపంగా ఉన్నారు కావచ్చును” అని భావించాను. ఆ తరువాత మరల నేను హుజూర్ (స)కు సలాంలు తెలిపాను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సు ఇంకా ఎక్కువ బాధపడింది. ఆ తరువాత నేను మరల సలాంను తెలుపగా, అప్పుడు హుజూర్ (స) నాకు సమాధానం ఇచ్చారు. ఆపై “ నేను నమాజ్ సల్పుచున్నాను, అందుకే సమాధానం ఇవ్వలేదు” అని తెలిపారు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

**ఈ రంజాన్ మాసాన్ని గడిపే అవకాశాన్ని అల్లాహ్ మనకు ప్రసాదించాడు. ఈ రోజు రంజాన్ చివరి శుక్రవారం. మనలో చాలా మందికి ఆరాధనలు మరియు ఉపవాసాలు పాటించడానికి అవకాశం కల్పించి అల్లాహ్ గొప్ప ఉపకారం చేశాడు. అయితే, దీనితో పాటు, రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించడం ద్వారా మరియు రంజాన్ మాసంలో ఆరాధించడం ద్వారా, మన ఉద్దేశ్యం నెరవేరిందా? అనే వాస్తవాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి.**

---

**ఈ జమాత్‌ను ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేస్తానని అల్లాహ్ నిర్ణయించు కున్నాడు. మరల ఇలా తెలిపారు. మీరు తక్కువ సంఖ్యలో ఉన్నారని భావించి ఈ వ్యక్తులు మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. కానీ జమాత్ గణనీయంగా పెరిగినప్పుడు, వారే స్వయంగా మౌనంగా ఉండిపోతారు. ఇదే ప్రపంచ సూత్రం.**

---

**ప్రజలు ప్రాపంచిక విషయాలలో అధికంగా మునిగిపోయారు. మనం మన పరిస్థితులను పరిశీలించుకున్నచో, మనం కూడ ప్రాపంచిక వ్యవహారాలలో అతిగా మునిగిపోయిన సందర్భాలు మనకు కనిపిస్తాయి. కొన్నిసార్లు, ప్రజలు నమాజ్ చేయడం మర్చిపోతారు, కొందరు జుమా నమాజ్‌లను వదిలి వేస్తుంటారు. మరికొందరు ఇతర మంచి పనులను విస్మరిస్తారు. కొన్నిసార్లు, తమ హక్కులను పొందడం కోసం ఇతరుల హక్కులను హరించివేయుటకు ప్రయత్నిస్తారు. ఇలాంటివి అల్లాహ్ సాన్నిహిత్యంను పొందునట్లు చేయవు.**

---

**"మీరు సాతాను నుండి నిరవధికంగా రక్షించబడాలని మరియు ధర్మంపై స్థిరంగా ఉండాలని కోరుకుంటే, నమాజ్‌పై దృష్టి పెట్టడం ఇందుకు షరతు. ఏ విధమైన ఆడంబరత లేకుండా లేదా ప్రదర్శన లేకుండా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణంగా జాగ్రత్తగా మరియు నిర్వహించబడేదే ఆరాధన. ఈ విధంగా ఆరాధన చేయబడినప్పుడు, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ సాతాను దాడుల నుండి రక్షించబడతాడు మరియు అల్లాహ్ దయ యొక్క ఆశ్రయంలో ఉంటాడు.**

---

**మన జమాత్ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో నిజమైన బంధాన్ని ఏర్పరచుకోవాలి మరియు వారి విశ్వాస బలాన్ని నిశ్చయంగా పెంపొందించుకోవడానికి కృషి చేయాలి. నేను వచ్చిన ఉద్దేశ్యం ఇదే. ఈ ఉద్దేశ్యం నెరవేర్చుటకు ప్రయత్నించనిచో నా బైఅత్ చేయడంలో అర్థం లేదని వారు అన్నారు. కాబట్టి, మన సద్గుణాలను పెంచుకోవడానికి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మనం కృషి చేయాలి. ఇదే మన జీవిత ఉద్దేశ్యం, మరియు ఈ జమాత్ విజయాన్ని సాధించడంలో ఇది మనకు సహాయపడుతుంది.**

---

**మన జమాత్ సభ్యులు తమ విశ్వాసాన్ని పెంచుకోవాలి. అల్లాహ్ పట్ల నిజమైన నిశ్చయత మరియు అవగాహనను పెంపొందించుకోవాలి. సత్కార్యంలో సోమరితనం మరియు అలసత్వాన్ని ప్రదర్శించకూడదు. ఒకవేళ సోమరితనం ఉంటే, అప్పుడు వజూ చేయడం కూడా ఇబ్బందిగా అనిపిస్తుంది, ఇక తహజ్జుద్ ఎలా చేయగలడు. ఒకవేళ సత్కార్యములు చేసే సామర్థ్యం అభివృద్ధి చెందకపోతే మరియు మంచి పనులలో పోటీ పడాలనే మక్కువ లేకపోతే, నాతో సహవాసం చేయడం వల్ల ప్రయోజనం ఉండదు.**

---

**ఈ రంజాన్ మనకు ఆశీర్వాదాల మూలంగా ఉండి, మనకు దయ, కృప మరియు ఆశీర్వాదాలను ప్రసాదించుగాకా!. రంజాన్ యొక్క మిగిలిన రోజులు మరియు తదుపరి రంజాన్ వరకు రాబోయే సంవత్సరం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఆరాధించడానికి మరియు ఆయన సృష్టి యొక్క హక్కులను కూడా నెరవేర్చే విధంగా ఉండాలి. అల్లాహ్ మనకు అలా చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 మార్చి 2025, ( 28 అమాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

ఈ రంజాన్ మాసాన్ని గడిపే అవకాశాన్ని అల్లాహ్ మనకు ప్రసాదించాడు. ఈ రోజు రంజాన్ చివరి శుక్రవారం. మనలో చాలా మందికి ఆరాధనలు మరియు ఉపవాసాలు పాటించడానికి అవకాశం కల్పించి అల్లాహ్ గొప్ప ఉపకారం చేశాడు. అయితే, దీనితో పాటు, రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించడం ద్వారా మరియు రంజాన్ మాసంలో ఆరాధించడం ద్వారా, మన ఉద్దేశ్యం నెరవేరిందా? అనే వాస్తవాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. వాస్తవానికి, మీరు శాశ్వతంగా నా దాసులుగా మారాలని మరియు నన్ను ఆరాధించే హక్కులను నెరవేర్చుకోవడానికి ప్రయత్నించాలని అల్లాహ్ మనకు ఆజ్ఞాపించాడు మరియు మార్గనిర్దేశం చేశాడు. అందువల్ల, ఈ రోజుల్లో, తమ ప్రార్థనల పట్ల, సామూహిక ప్రార్థనల పట్ల, స్వచ్ఛంద ప్రార్థనల పట్ల మరియు పవిత్ర ఖురాన్ పఠనం పట్ల శ్రద్ధ వహించగలిగిన వారు మరియు అందుకు అనుగుణముగా వ్యవహరించే సామర్థ్యాన్ని అల్లాహ్ నుండి పొందిన వారు, ఇప్పుడు ఈ సత్కార్యములను కొనసాగించడను తమ బాధ్యతగా భావించాలి. మనం ఈ సత్కార్యములను కొనసాగించినప్పుడే అల్లాహ్ మానవ సృష్టి ఉద్దేశ్యంగా నిర్దేశించిన లక్ష్యాన్ని మనము సాధించు వారము అవుతాము. ఇంకా, ఈ కాలంలో, మనం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య శిష్యుడి చేతిపై బైఅత్ చేసి ఈ ప్రతిజ్ఞను పునరుద్ధరించాము. కాబట్టి, ఈ ప్రతిజ్ఞను నెరవేర్చడానికి మనం మన వంతు ప్రయత్నం చేస్తూనే ఉండాలి. ఈ రోజు మరియు మిగిలిన కొన్ని రంజాన్ రోజుల్లో, లేదా మిగిలిన రెండు రోజుల్లో కూడా, ఈ రంజాన్ శుభముల ఫలితంగా ఈ సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించాలని మనం అల్లాహ్ తాలాతో దుఆ చేయాలి. అల్లాహ్ తాలా ఆదేశానుసారం మనం ఆచరించిన ఈ సత్కార్యములను మర్చిపోకూడదు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలియజేశారు. ఒక నమాజ్ తరువాత తదుపరి నమాజ్ పట్ల చింతన ఉన్నటు వంటి, ఒక జుమా తరువాత మరుసటి జుమా పట్ల చింతన ఉన్నటు వంటి, ఒక రమజాన్ తరువాత మరుసటి రమజాన్ పట్ల చింతన ఉన్నటు వంటి వ్యక్తియే నిజమైన విశ్వాసి. అంటే, వారు ఎదురు చూస్తుంటారు. అవి రావాలని, తాను వాటిని ఆచరించాలని, ఆ మధ్య కాలంలో, ఆ సమయంలో అల్లాహ్ ఆజ్ఞాపించిన విధముగా ఆ సత్కార్యములను ఆచరించాలని చూస్తారు. ఆ సమయంలో, ఆ ఆరాధనలు చిన్న చిన్న తప్పులు మరియు పాపాలకు ప్రాయశ్చిత్తం అవుతాయి. అవి ప్రాయశ్చిత్తం అవుతాయని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.

**(సహీహ్ ముస్లిం, కితాబుత్తహారతు, బాబ్ అల్-సలావత్ అల్-ఖమ్స్..హదీస్ 233)**

కాబట్టి, రంజాన్ ముఖ్యమైనట్లే, ప్రతి నమాజ్ మరియు ప్రతి జుమా కూడ ముఖ్యమైనది. అంతేగాని రమజాన్ చివరి జుమా ఒక్కటే శుభప్రదమైనది కాదు, ప్రతి జుమా శుభప్రదమైనదే. నేను చెప్పినట్లుగా, ఈ కాలంలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాంను అవతరింప జేశాడు. వారిని విశ్వసించు భాగ్యం మనకు దక్కింది. వారు (అ) తమ జమాఅత్ సభ్యులకు

అనేకమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఏ విధముగా మనం నిజమైన ముస్లింలుగా మారవచ్చు, ఏ విధముగా మనం నిజమైన అల్లాహ్ దాసులుగా మారవచ్చు, ఏ విధముగా మనం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ సభ్యులుగా ఎలా మారవచ్చు. అందువల్ల, మనం ఈ విషయాలపట్ల జాగ్రత్తగా ఉండాలి. ఒక సందర్భంలో, మనకు మార్గదర్శకత్వం ఇస్తూనే, హుజూర్ (అ) ఇలా చెప్పారు. నేను నా జమాత్ సభ్యులకు పదే పదే తెలియజేసిన విషయమేమనగా, మీరు నాతో చేసిన ఈ బైఅత్ వలనే మోక్షం లభిస్తుందని భావించకండి. బైఅత్ వాస్తవికతను అర్థం చేసుకోనంత వరకు మోక్షం లభించదు. పొట్టును చూసి సంతోషపడు వాడు తృణ ధాన్యమును కోల్పోవును. మరల ఇలా తెలిపారు. ఒకవేళ శిష్యుడు బోధనల ప్రకారం నడుచుకోకపోతే, అట్టి నడవడిక వలన ప్రయోజనం చేకూరదు. ఒకవేళ ఆచరించక పోయినచో, ఆచరించువారు లేనిచో గురువు ఎంత గొప్పవాడైనను అట్టి శిష్యుడికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చదు. నేను ఫలాన గురువు బైఅత్ చేశాను, నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైఅత్ చేశాను, ఫలితముగా నాకు చాలా లభించాయి అని చెప్పుకోవడంలో ప్రయోజనం ఉండదు. వారు (అ) తెలిపారు. లేదు, ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఎప్పటి వరకైతే మనం స్వయముగా ఆచరించమో అప్పటి వరకు మనకు ఆ బైఅత్ ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. మరల ఒక ఉదాహరణను ఇస్తూ వారు (అ) ఇలా తెలిపారు. ఒక వ్యక్తి ఒక వైద్యుడి వద్దకు వెళ్ళినప్పుడు, ఆ వైద్యుడు అతనికి ఔషదం ఇచ్చినచో, ఆ ఔషదాన్ని అతడు తన వద్ద దాచుకోవడం వలన అతనికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. డాక్టర్ లేదా వైద్యుడు ఇచ్చిన ఔషదాన్ని ఉపయోగించినప్పుడు , సరైన వైద్యం చేయించుకున్నప్పుడు, సరిగ్గా మందులు వాడినప్పుడు మాత్రమే అట్టి చికిత్స వలన ప్రయోజనం చేకూరుతుంది. అందుకే వారు (అ) ఇలా తెలిపారు. నేను కిష్తియే నూహ్ అనే పేరుతో ఒక పుస్తకాన్ని రాశాను. ఆ కిష్తియే నూహ్ పుస్తకాన్ని పదే పదే చదవండి. ఎందుకంటే దానిలో మీ కొరకు మార్గదర్శకత్వం ఉంది. మీరు పదే పదపా పుస్తకాన్ని చదివి, అందులోని మార్గదర్శకత్వం ప్రకారం నడుచుకున్నచో, అందుకు అనుగుణముగా మీ జీవితాన్ని మల్చుకొనుటకు ప్రయత్నించినచో, అందులో అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకు అనుగుణముగా మార్గదర్శకాలను పొందుపర్చడం జరిగింది. వాటిని తెలుసుకోని ఆచరించినప్పుడే మీ జీవితం విజయవంతమవుతుంది. ఆ మార్పుయే మీకు మీ బైఅత్ ద్వారా ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.

మరల వారు (అ) ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. "తనను తాను పరిశుద్ధపరచుకునేవాడే నిజమైన విజయాన్ని పొందుతాడు" అనగా **ఖద్ అఫ్లహ్ మన్ జక్కాహా** (శ్శంష్: 10)"నిశ్చయంగా, తనను తాను పరిశుద్ధపరచుకునేవాడే నిజంగా విజయం సాధిస్తాడు." దీని ప్రకారం ఎవరైనా ఆచరించిన్నప్పుడే వారు ప్రయోజనం పొందుతారు. ఒక ఉదాహరణ ఇస్తూ, వారు (అ) ఇలా తెలిపారు: వేలాది మంది దొంగలు, వ్యభిచారులు, పాపులు, మద్యపానం సేవించు వారు మరియు నేరస్థులు, తాము ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వ సల్లం సమాజానికి చెందినవారమని చెప్పుకుంటారు. కానీ వారు నిజంగా అలా ఉన్నారా? వారికి నిజంగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వ సల్లం సమాజీకులు అని పిలవబడే హక్కు ఉందా?. మరల ఇలా తెలిపారు. అస్సలు లేదు. ఇది సాధ్యం కాదు. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం బోధనలకు పూర్తిగా కట్టుబడి ఉండేవారే హుజూర్ (స) సమాజీకులు అనబడుతారు.

**(మల్ఫూజాత్, వాల్యూమ్. 4, పేజీలు. 232-233, ఎడిషన్ 1984)**

ఎవరైనా ఈ బోధనలను పాటించకపోతే, వారిని హుజూర్ (స) సమాజీకులు అనబడరు. ఇలాంటి వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అపకీర్తిని తీసుకువస్తారు. కావున మనం ఈ విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మనం ఇస్లామిక్ బోధనలకు అనుగుణంగా, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు తెలియజేసిన అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణముగా మరియు నేటి కాలంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు ఇచ్చిన మార్గదర్శకత్వములకు అనుగుణముగా మన నడవడిక ఉండేలా చూసుకోవాలి. హుజూర్ (అ) మరొక చోట ఇలా తెలిపారు. ఈ జమాఅత్‌లో చేరినవారు, జమాఅత్ బోనలకు అనుగుణముగా నడుచుకోవాలి. మరల ఇలా తెలిపారు. జమాఅత్‌లో చేరిన తరువాత కష్టాలను ఎదుర్కొంటారు. ఒకవేళ కష్టాలు లేకపోతే, ఒకరు ప్రతిఫలాన్ని ఎలా పొందగలరు?. మరల ఇలా తెలిపారు. దైవ ప్రవక్త (స) పదమూడు సంవత్సరాలు మక్కాలో బాధలను భరించారు. ఆ కాలంలో కష్టాలు ఎలా ఉండేవో మీకు తెలియనే తెలియదు. కాబట్టి, పరీక్షలు మరియు కష్టాలు వస్తాయని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. కానీ మక్కాలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు సహచరులకు కష్టాలు ఎదురైనప్పుడు, ఆ సమయంలో కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహనాన్ని వహించండని నేర్పించారు. దాని ఫలితం ఏలా ఉన్నది? చివరికి, శత్రువులు పూర్తిగా నాశనమైపోయారు. మరల ఇలా తెలిపారు. ఈ దుర్మార్గులు – మిమ్మల్ని వ్యతిరేకించే వారు – చివరికి అదృశ్యమై, ఉనికిలో లేకుండా పోవడాన్ని మీరు చూస్తారు. నేడు కూడా ఆ పరిస్థితులే ఉన్నాయి.

ఈ జమాత్‌ను ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేస్తానని అల్లాహ్ నిర్ణయించుకున్నాడు. మరల ఇలా తెలిపారు. మీరు తక్కువ సంఖ్యలో ఉన్నారని భావించి ఈ వ్యక్తులు మిమ్మల్ని ఇబ్బంది పెడతారు. కానీ జమాత్ గణనీయంగా పెరిగినప్పుడు, వారే స్వయంగా మౌనంగా ఉండిపోతారు. ఇదే ప్రపంచ సూత్రం, ఈ విధముగానే ప్రవక్తల సమాజముల చరిత్రను మనం చూస్తున్నాము. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ కోరుకుంటే, ఈ ప్రజలు మిమ్మల్ని బాధపెట్టేవారు కాదు. అలాంటి హింసకులు ఉండేవారు కాదు. కాని వారి ద్వారా అల్లాహ్ తాలా మీకు సహనపు పాఠాన్ని నేర్పించాలని అనుకున్నాడు. అల్లాహ్ సర్వశక్తిమంతుడు. అతడు ఈ దుష్టుల దారులను ఆపగల సామర్థ్యం గలవాడు. అయితే, మనకు ఎంత ఓపిక ఉందో, ఆయనతో మన సంబంధాన్ని ఎంతవరకు ఏర్పరచుకుంటామో చూడటానికి, మనం రమజాన్ మాసంలోనే అల్లాహ్ కొరకు ప్రార్థనలు చేస్తున్నామా?, లేక ఈ ప్రార్థనలను మనం మన జీవితాల్లో శాశ్వత భాగంగా చేసుకోవాలని నిజంగా కోరుకుంటున్నామా, మరియు అలా చేయడానికి మనం ప్రయత్నాలు చేస్తున్నామా? అని అల్లాహ్ మనల్ని పరీక్షించాలనుకుంటున్నాడు. ఒకవేళ అలా చేయనిచో ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒకవేళ మనం అలా చేస్తే, మరియు మనం సహనంతో అల్లాహ్ ప్రీతి పట్ల సంతృప్తి చెంది, ప్రార్థన చేస్తూ ఉంటే, అల్లాహ్ మనకు శత్రువుల నుండి విముక్తిని ప్రసాదిస్తాడు. అప్పుడు, అల్లాహ్ ఆయా బాధల నుండి మిమ్మల్ని ఎలా రక్షిస్తాడో మీరే చూస్తారు.

మరల ఇలా తెలిపారు. సహనం అనేది ఒక ఆరాధన. ఓపికగా ఉండేవారికి అపరిమితమైన ప్రతిఫలాలు లభిస్తాయని, అంటే వారు అపరిమితంగా ఆశీర్వాదాలు పొందుతారని సర్వశక్తిమంతుడైన దేవుడు చెబుతున్నాడు. ఈ ప్రతిఫలం ఓపికగా ఉండేవారికి మాత్రమే. మరే ఇతర ఆరాధనకు కూడా అల్లాహ్ నుండి అలాంటి వాగ్దానం లేదు. ఒక వ్యక్తి తన జీవితాన్ని ఒక సమాజంలో గడిపినప్పుడు, అతను చాలా బాధలను భరించినప్పుడు, రక్షకుడి గౌరవం ఉద్రేకపూరితంగా ఉంటుంది మరియు వారికి హాని కలిగించే వ్యక్తిని ఆయన నాశనం చేస్తాడు. అంటే మనం సహనం ప్రదర్శించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు సాష్టాంగ నమస్కారం చేసి, ఆయనకు ప్రార్థన చేసినప్పుడు, అల్లాహ్ గౌరవం కదిలిపోతుంది. కొన్నిసార్లు, ప్రజలు అసహనానికి గురవుతారు. కొన్ని ప్రదేశాలలో, ముఖ్యంగా పాకిస్తాన్‌లో మనం చాలా బాధలను ఎదుర్కొంటున్నామన్నది నిజం. అయితే, అల్లాహ్ మన నుండి సహనాన్ని ఆశిస్తున్నాడు. మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సహనంను పాటించమని మనకు సూచించారు. రంజాన్ మాసంలో కేవలం ప్రార్థనలు చేయడం సరిపోదు. బదులుగా, ఈ ప్రార్థనలను మరియు ధర్మకార్యాలను మన జీవితంలో శాశ్వత భాగంగా చేసుకోవాలి. అప్పుడే మనం నిజమైన ప్రయోజనాన్ని పొందుతాము. వారు (అ) ఎంతో బలంగా ఇలా చెప్పారు. మన జమాత్ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రక్షణలో ఉన్నది. మరియు కష్టాలను భరించడం వలన విశ్వాసం బలపడుతుంది, సహనానికి సమానమైనది ఏదీ లేదు.

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 4, పేజీ. 235, ఎడిషన్ 1984)**

కాబట్టి, మనం ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుంటే, ఇన్షా-అల్లాహ్, మనం ముందుకు సాగుతూనే ఉంటాము మరియు శత్రువు మన ప్రయత్నాలను ఎప్పటికీ అడ్డుకోలేడు లేదా మన ప్రణాళికలను నిరాశపరచలేడు. అయితే, ఇందుకు షరతు ఏమిటనగా, మన స్వంత పనులు ధర్మబద్ధంగా ఉండాలి మరియు మనం ప్రతి పనిని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రీతి కోసమే చేయాలి.

ఒక సందర్భంలో, వారు (అ) ఇలా తెలిపారు. మీరు ప్రపంచంలో మునిగిపోకూడదు. నిజానికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు శ్రద్ధను కేంద్రీకరించాలి. **(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 71, ఎడిషన్ 1984)** మరియు మీరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు శ్రద్ధను కేంద్రీకరించినప్పుడు అతను మీకు ఎలా సౌలభ్యాన్ని సృష్టిస్తాడో మీరు చూస్తారు. మరల వారు నిష్టాపరతను గూర్చి ఇలా సలహా ఇచ్చారు. చరిత్ర చెప్పే పాఠాలేమిటనగా, ప్రారంభ రోజుల్లో నిజమైన ముస్లింలు ఎల్లప్పుడూ కష్టాలను భరించాల్సి ఉంటుంది. సహచరులు కూడా ఆకులు

తిని జీవించాల్సిన పరిస్థితులను ఎదుర్కొన్నారు. కొన్నిసార్లు, ఒక ముక్క ఆహారం కూడా అందుబాటులో ఉండేది కాదు. మరల ఇలా తెలిపారు. సర్వశక్తిమంతుడైన దేవుడు తమకు మేలు చేయాలని కోరుకునే వరకు ఎవరూ మరొకరికి మేలు చేయలేరు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఎవరికైనా మేలు చేయాలని కోరుకుంటే, అప్పుడు మాత్రమే వారు ఇతరుల నుండి మేలు పొందుతారు. ఒక వ్యక్తి నిష్ఠాపరతను అవలంభించినచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా వారికి ద్వారాలు తెరుస్తాడు. ప్రజలు మీకు మేలు చేస్తారని మీరు అనుకుంటారు, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీకు మేలు చేయాలని నిర్ణయించకపోతే, మీరు లెక్కలేనన్ని ప్రయత్నాలు చేసినా కూడ ఎవరు మీకు మేలు చేయలేరు. ధర్మ మార్గంలో నడవడానికి, మనం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు తప్పకుండ మోకరిల్లాలి. మనం అల్లాహ్ ప్రసన్నతను పొంది ధర్మ మార్గంలో నడవడం ప్రారంభించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన కృప ద్వారాలను తెరుస్తాడు. ఇన్షా-అల్లాహ్. అందుకే వారు (అ) ఇలా తెలిపారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై నిజమైన విశ్వాసం కలిగి ఉండాలి. ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు:

**మన్‌య్యత్తఖిల్లాహ యజ్అల్లహు మఖ్‌రజా – వ్వయర్‌జుఖ్‌హు మిన్ హైసు లా యహ్‌తసిబు** (త్తలాఖ్:3-4)

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 204, ఎడిషన్ 1984)**

ఎవరైతే నిష్ఠాపరతను అవలంబిస్తారో మరియు అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి ఉంటారో, అల్లాహ్ వారికి ఒక మార్గాన్ని సృష్టిస్తాడు మరియు వారు ఊహించలేని చోట నుండి వారికి సంపదను అందజేస్తాడు. వారు ఎన్నడూ ఊహించని మార్గాల నుండి వారికి సౌలభ్యం మరియు శుభములను అందజేస్తాడు. కాబట్టి, మనం నిజంగా మన జీవితాలను విజయవంతం చేసుకోవాలనుకుంటే మరియు ఈ రంజాన్ లేదా వాస్తవానికి ఏదైనా రంజాన్ శుభముల నుండి ప్రయోజనం పొందాలనుకుంటే మనం దీన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మరల ప్రజల హక్కులను నెరవేర్చడం ను గూర్చి వారు (అ) ఇలా తెలిపారు. పరస్పరం సామరస్యంగా కలిసి కూర్చోవాలి. మీరు పరస్పరం ఒకరిపై ఒకరు ఎంత ఎక్కువ ప్రేమ మరియు ఆప్యాయత చూపిస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీపై అంత ఎక్కువగా ప్రేమను మరియు ఆప్యాయతను చూపిస్తాడు.

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 4, పేజీ. 228, ఎడిషన్ 1984)**

ఇవి కేవలం భౌతిక ఆరాధనలు మాత్రమే కాదు, రంజాన్ రోజుల్లో, చాలా మంది ప్రజలు ఉన్నత నైతిక ప్రవర్తనను ప్రదర్శించడం వైపు దృష్టి సారిస్తారు – చాలా మంది ప్రజలు దీని వైపు దృష్టి సారించారు – మరియు వారు దానిని ఇతరులతో కూడా పంచుకుంటారు. అయితే, మనం ఈ ఉన్నత నైతికతలను నిలబెట్టుకోవడం చాలా అవసరం. మన మధ్య తలెత్తే చిన్న చిన్న విభేదాలు, చిన్న చిన్న వివాదాలు మరియు చిన్న ఘర్షణలను అంతం చేసుకోని, ప్రేమ మరియు ఆప్యాయతతో నిండిన జీవితాన్ని గడపడానికి మనం నిశ్చయించుకోవాలి. మనం అలా చేసినప్పుడు, అల్లాహ్ యొక్క శుభములు మనపై కురుస్తాయి. మరొక సందర్భంలో ఇలా తెలిపారు. మన జమాఅత్ సభ్యులు, ముఖ్యంగా ఈ అల్లకల్లోల కాలంలో, తప్పుదారి, నిర్లక్ష్యం మరియు మోసం అనే గాలులు అన్ని దిశల నుండి వీస్తున్న ఈ అల్లకల్లోల కాలంలో, తప్పకుండా నిష్ఠాపరతను అలవర్చుకోవాలి. నేటి కాలంలో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ఏ ఏ మాధ్యమాలను ఉపయోగించడం లేదు? అన్ని రకాల మీడియా, నేడు ఈ లక్ష్యం వైపుగానే పనిచేస్తోంది. ఇతరులను తప్పుదారి పట్టించడానికి, అజ్ఞానం వైపు నడిపించడానికి మరియు వారిని అల్లాహ్ నుండి దూరం చేయడానికి ప్రపంచీకులు అన్ని మార్గాలను ఉపయోగించడం ప్రారంభించారు. ఇటువంటి సమయంలో, విశ్వాసం యొక్క పునరుజ్జీవనం మరియు ఇస్లాం పునరుజ్జీవనం కోసం ఈ యుగంలో అవతరించిన మసీహ్ మౌవూద్‌ను విశ్వసించామని చెప్పుకునే మనం,ఇటువంటి చెడులను దూరం ఉండుటకు ప్రయత్నించడం మన బాధ్యత. మనలో ఎంతమంది నిజంగా వీటికి దూరంగా ఉన్నాము? అని మనం మనల్ని పరిశీలించుకోవాలి. యువత, వృద్ధులు, పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు సహా ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలి.

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు: అల్లాహ్ ఆజ్ఞల గొప్పతనాన్ని వారు పట్టించుకోని స్థితి ప్రపంచీకులది. వారు అల్లాహ్ ఆజ్ఞలను, హక్కులను విస్మరిస్తారు. వారు అల్లాహ్ ఉపదేశాలను ఏ మాత్రం పట్టించుకోరు. మరల ఇలా తెలిపారు. ప్రజలు ప్రాపంచిక విషయాలలో అధికంగా మునిగిపోయారు. మనం మన పరిస్థితులను పరిశీలించుకున్నచో, మనం కూడ ప్రాపంచిక వ్యవహారాలలో అతిగా మునిగిపోయిన సందర్భాలు మనకు కనిపిస్తాయి. కొన్నిసార్లు, ప్రజలు నమాజ్ చేయడం మర్చిపోతారు, కొందరు జుమా నమాజ్‌లను వదిలి వేస్తుంటారు. మరికొందరు ఇతర మంచి పనులను విస్మరిస్తారు. కొన్నిసార్లు, తమ హక్కులను పొందడం కోసం ఇతరుల హక్కులను హరించివేయుటకు ప్రయత్నిస్తారు. ఇలాంటివి అల్లాహ్ సాన్నిహిత్యంను పొందునట్లు చేయవు. కాబట్టి, మనం రంజాన్ నెలలో ప్రార్థనలలో నిమగ్నమై, మంచి పనులు చేయడానికి మరియు మన అవసరాలను తీర్చుకోవడానికి అవకాశం ఇవ్వమని అల్లాహ్ ను అడుగుతున్నప్పుడు, అల్లాహ్ మనకు అందించిన మార్గదర్శకత్వాన్ని కూడా ఆచరణలో పెట్టాలి. మనం కూడా ప్రయత్నం చేయాలి. కేవలం దుఆలతో పని కాదు. మరల వారు (అ) ఇలా తెలిపారు. ప్రాపంచిక వ్యవహారాల్లో మునిగిపోయిన వారు, ప్రాపంచిక నష్టాన్ని ఎదుర్కొన్నప్పుడు, ఒక రంగును లేవనెత్తుతారు మరియు వారు బిగ్గరగా కేకలు వేయడం ప్రారంభిస్తారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, ప్రాపంచిక నష్టాన్ని చవిచూడకుండా తమను తాము రక్షించుకోవడానికి ఏడుస్తుంటారు, అరుస్తుంటారు. , వారు అల్లాహ్ హక్కులను విస్మరిస్తారు. వారు ప్రాపంచిక నష్టాన్ని చవి చూడనంత వరకు, అల్లాహ్ హక్కులను వారు పట్టించుకోరు. వారు అల్లాహ్ మార్గదర్శకత్వాన్ని దృష్టిలో ఉంచుకోవడంలో విఫలమవుతారు మరియు ఇతరుల హక్కులను విస్మరిస్తారు. కొందరు వ్యాజ్యాలలో పాల్గొని తప్పుగా వ్యాజ్యాలు వేస్తారు. ఆపై, అవతలి పక్షాన్ని అవమానించడానికి, వారు తమ న్యాయవాదుల సలహా మేరకు తప్పుడు వాదనలు మరియు ఆధారాలను చూపెట్టడానికి ప్రయత్నిస్తుంటారు. తప్పుడు వాదనలు మరియు సాక్ష్యాలను ప్రవేశపెట్టుతారు. ఇలాంటి పరిస్థితుల్లో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం ఎలా ఆశించగలం? ఎవరైనా అల్లాహ్ మద్దతును కోరుకుంటే, సద్గుణంపై దృష్టి పెట్టడం మరియు అల్లాహ్ ఆజ్ఞలను పాటించడానికి ప్రయత్నించడం చాలా అవసరం. మరల ఇలా తెలిపారు. బలహీన స్థితిలో ఉన్నప్పుడు, వారికి పాపం చేయడానికి ధైర్యం ఉండదు. వారు బలహీనంగా ఉన్నప్పుడు పాపం చేయలేరు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు ఆకర్షితులవుతారు, కానీ వారికి అవకాశం లభించిన వెంటనే, వారు అబద్ధం మరియు పాపం చేయడం ప్రారంభిస్తారు. వారికి సౌలభ్యం మరియు శ్రేయస్సు లభించిన తర్వాత, అల్లాహ్ వారికి ఈ సౌలభ్యం మరియు శ్రేయస్సును ఇచ్చాడని వారు మరచిపోతారు, వారు తమ మునుపటి స్థితిని మరచిపోతారు. కాని అల్లాహ్ పట్ల నిజమైన కృతజ్ఞత ఏమిటంటే, మనం బలహీన స్థితిలో చేసిన సత్కార్యములను ఎల్లప్పుడు కొనసాగించుటకు ప్రయత్నించడం. అల్లాహ్ లేదా అతని సేవకుల హక్కులను హరించకుండ ఉండుటకు ప్రయత్నించడం. ఒకవేళ ఎవరైనా ఇతరుల హక్కులను ఉల్లంఘిస్తున్నారంటే వారిలో నిజమైన నిష్ఠాపరత లేదని అర్థం.

మరల వారు (అ) ఇలా తెలిపారు. నిజమైన నిష్ఠాపరత ఉన్నచో మానవుడు అలాంటి చర్యలకు పాల్పడలేడు. వారు (అ) ఇలా తెలిపారు. హదీసులలో చాలా విషయాలు మరియు అనేక శుభములు ప్రస్తావించబడ్డాయి, కానీ ప్రజల హృదయాలలో విశ్వాసం మరియు ఆచరణా ఏ మాత్రం లేవు. హదీసుల గురించి మాట్లాడే కొంతమంది వ్యక్తులు ఉన్నారు, కానీ దానిని పాటించడానికి వారికి ఆచరణాత్మక గుణం మరియు విశ్వాసం ఉండదు. మరల వారు (అ) ఇలా తెలిపారు. ఈ సద్గుణాలను మళ్ళీ నింపడానికి సర్వశక్తిమంతుడైన దేవుడు నన్ను అవతరింప జేశాడు. ఈ ధార్మిక క్షేత్రం ఖాళీగా ఉండడాన్ని దేవుడు చూసినప్పుడు, ఆయన దైవిక మహిమ ఈ క్షేత్రాన్ని బంజరుగా మరియు ప్రజలు దూరంగా ఉండటాన్ని భరించ లేకపోయింది. వారు ఎలాగు దూరంగానే ఉన్నారు. అందువల్ల, ఆయన ఒక కొత్త, సజీవ జమాత్‌ను సృష్టించాలని కోరుకుంటున్నాడు. అందుకే నీతివంతమైన జీవితాన్ని జీవించాలనే నేను మీకు సందేశాన్నిస్తున్నాను.

**(మల్ఫుజాత్, వాల్యూమ్. 4, పేజీలు. 395-396, ఎడిషన్ 1984)**

కాబట్టి, మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినందున , మనం నిష్ఠాపరతతో కూడిన జీవితాన్ని జీవించడానికి ప్రయత్నించాలి. మరల ఇలా తెలిపారు. నిష్ఠాపరత అనగా కేవలం నోటి మాటలతో లభించునది కాదు. ఇలాంటి వారిని షైతాన్ కూడ తప్పుదారి పట్టిస్తాడు.

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 4, పేజీ. 398, ఎడిషన్ 1984 ఫుట్‌నోట్)**

నిష్ఠాపరతను అవలంభించే వారిని కూడ తప్పుదారి పట్టించగలడు. షైతాన్ నిష్ఠాపరతను అవలంభించాలనుకునే వారిని తప్పుదారి పట్టించగలడు. దాని ఉదాహరణ ఇలా ఉంటుంది. " హుజూర్ (అ) ఉదాహరణను ఇస్తున్నారు. "కొంచెం తీపి పదార్థామును బయట పెట్టినచో లెక్కలేనన్ని చీమలు అక్కడికి వస్తుంటాయి. (చక్కెర లేదా స్వీట్లు ఎక్కడైనా ఉంచితే, చీమలు దాని వైపు గుంపులుగా వస్తాయి.) ఈ ప్రభావమే సాతాను వల్ల కలిగే పాపాల విషయంలో జరుగుతుంది. మరియు

ఇది మనిషిలోని బలహీనత స్థాయిని ప్రతిబింబిస్తుంది." ఒక వ్యక్తి తాము చాలా నీతిమంతులుగా మారామని మరియు నీతిని పాటిస్తున్నామని అనుకోవచ్చు, కానీ సాతాను దాడి చేసినప్పుడు, వారు ఇంకా సాతాను దాడుల నుండి పూర్తిగా రక్షించబడలేదని మరియు అల్లాహ్ రక్షణలో పూర్తిగా లేరని స్పష్టమవుతుంది. మరల ఇలా తెలిపారు. "అల్లాహ్ సంకల్పించినట్లయితే, అతను మానవులను ఇంత బలహీన స్థితిలో వదిలిపెట్టేవాడు కాదు." నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఎవరైనా మంచి పని చేసిన క్షణం, వారు ధర్మానికి కట్టుబడి ఉన్నారని వారు అనుకోవచ్చు, కానీ ఇది నిజమైన ధర్మం కాదు. ఇలాంటి ధార్మికతపై సాతాను దాడులు చేయవచ్చును. వారు (అ) ఉదాహరించినట్లుగా చీమలు తీపి వైపు ఆకర్షితులైనట్లే, సాతాను కూడా స్వీయ-నీతి భావాలను రేకెత్తించడానికి దాడి చేస్తాడు, వారు సద్గుణవంతులుగా మారారని ఒక వ్యక్తిని ఒప్పిస్తాడు. ఇది జరిగినప్పుడు, వారు తమ మంచి పనుల నుండి దూరంగా వెళ్లిపోతారు మరియు అహంకారం వేళ్ళూనుకోవడం ప్రారంభమవుతుంది. మరల వారు (అ) ఇలా తెలిపారు. అందువల్ల, ధర్మమార్గంలో నడిచేవారు జాగ్రత్తగా మరియు ఆచూతూచి నడవాలి. "ఒక వ్యక్తి అన్ని బలాలకు మూలం అల్లాహ్ మాత్రమే అని, "ఏ ప్రవక్త లేదా అవతార పుషుడికి కూడా ఈ బలాన్ని స్వయంగా ప్రసాదించే శక్తి కలిగి ఉండదని గుర్తించినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. (నిజానికి, ప్రవక్తలు మరియు అవతార పురుషుల ద్వారా శుభములు లభిస్తాయి. వారి బోధనలకు అనుగుణముగా నడుచుకోవడం ద్వారా శుభములు పొందుతారు. కానీ శక్తులన్నియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు మాత్రమే చెందుతాయి. ప్రవక్తలు మరియు అవతారులు కూడ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి కోరుకునేలా మార్గనిర్దేశం చేస్తారు.) అప్పుడు, సర్వశక్తిమంతుడైన దేవుని నుండి ఈ బలాన్ని పొందినప్పుడు, ఒకరు తనలో తాను మార్పును తీసుకురాగలుగుతారు. దీనిని సాధించడానికి, ప్రార్థన చేయడం అవసరం. షైతాను బలహీనతలన్నింటిని తొలగించగల ప్రార్థన నమాజ్ ఒక్కటే. దీనినే దుఆ అని పిలుస్తారు. మనిషి తన ప్రార్థనలలో బలహీనంగా ఉండాలని సాతాను కోరుకుంటాడు, ఎందుకంటే సాధ్యమయ్యే అన్ని సంస్కరణలు దీని ద్వారా జరుగుతాయని అతనికి తెలుసు. ఇందుకు షరతు స్వచ్ఛంగా మరియు పవిత్రంగా మారడం. మనిషిలో మలినాలు ఉన్నంత వరకు, సాతాను అతన్ని ప్రేమిస్తూనే ఉంటాడు."

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 4, పేజీ. 398, ఎడిషన్ 1984)**

కాబట్టి, పవిత్రంగా మారడానికి నమాజ్ సల్పడం తప్పనిసరి. ఈ రంజాన్ మాసంలో, మనం క్రమం తప్పకుండా ప్రార్థనలు చేయడం, దాని పట్ల ఎక్కువ శ్రద్ధ వహించడం, మరియు నవాఫిల్ ప్రార్థనలు చేయడం వంటి ప్రయోజనాలను పొందాము. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. "మీరు సాతాను నుండి నిరవధికంగా రక్షించబడాలని మరియు ధర్మంపై స్థిరంగా ఉండాలని కోరుకుంటే, నమాజ్‌పై దృష్టి పెట్టడం ఇందుకు షరతు. ఏ విధమైన ఆడంబరత లేకుండా లేదా ప్రదర్శన లేకుండా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణంగా జాగ్రత్తగా మరియు నిర్వహించబడేదే ఆరాధన. ఈ విధంగా ఆరాధన చేయబడినప్పుడు, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ సాతాను దాడుల నుండి రక్షించబడతాడు మరియు అల్లాహ్ దయ యొక్క ఆశ్రయంలో ఉంటాడు."మరల వారు (అ) నిష్టాపరతను గూర్చి ఇలా తెలిపారు. నీతిమంతులుగా మారడానికి, వ్యభిచారం, దొంగతనం, ఇతరుల హక్కులను హరించడం, కపటత్వం, అహంకారం, ధిక్కారం మరియు లోభితనం వంటి తీవ్రమైన విషయాలకు దూరంగా ఉండటం, అన్ని రకాల అనైతిక ప్రవర్తనలను వదిలివేయడమే కాకుండా, నైతిక శ్రేష్ఠతలను స్వీకరించడంలో కూడా రాణించడం చాలా అవసరం. ప్రధానమైన చెడులకు దూరంగా ఉంచడం మరియు అనైతిక చర్యలకు దూరంగా ఉండటం, అనైతిక మాటలను వీడడం నిష్టాపరతకు చాలా ముఖ్యం. కేవలం ఇవే సరిపోవు. వీటికి బదులుగా, సద్గుణాల వైపు అడుగులు వేయడం, చెడు ప్రవర్తనను నిర్మూలించి దానిని సద్గుణాలతో భర్తీ చేయడమే నిజమైన లక్ష్యం. ఒకరు అన్ని చెడు నైతికతలను విడిచిపెట్టి సద్గుణాలను అవలంబిస్తే, అదే నిజమైన సారాంశం. కాబట్టి, నిష్టాపరత అంటే పాపాన్ని నివారించడం మాత్రమే కాదు, బదులుగా, అది చెడు నుండి దూరంగా ఉండటం మరియు మంచి పనులను చురుకుగా అనుసరించడం. ఇవి కాకుండా మనం అలవర్చుకోవలసిన ఇతర సద్గుణాలు ఏమిటి?. వాటిలో ఇతరులతో దయతో వ్యవహరించడం, మంచి మర్యాదలను ప్రదర్శించడం, కరుణను చూపించడం, సర్వశక్తిమంతుడైన దేవుని పట్ల నిజాయితీగల విధేయత మరియు స్వచ్ఛతను ప్రదర్శించడం మరియు ఉన్నత స్థానానికి చేరుకోవడానికి అవకాశాలను వెతకడం వంటివి ఉన్నాయి. ఒక వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను సంతోషపెట్టే మరియు ప్రశంసలకు అర్హమైన పనులలో పాల్గొనడానికి ప్రయత్నించాలి. అలాంటి ప్రయత్నాల ద్వారానే ఒకరు నీతిమంతులు అవుతారు. ఈ లక్షణాలను ఒక వ్యక్తి అలవర్చుకున్నప్పుడు, వారు నీతిమంతులలో లెక్కించబడతారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేర్కొన్నారు. ప్రజలు ఈ స్థితికి చేరుకున్నప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి సంరక్షకుడు అవుతాడని కూడ వారు (అ) తెలిపారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా ఇలా ప్రకటించాడు: **లా ఖౌఫున్ అలైహిం వలా హుం యహ్‌జనూన్** (బఖర:39) "వారికి ఎటువంటి భయం ఉండదు, వారు దుఃఖించరు". మరొక చోట, అల్లాహ్ ఇలా అంటున్నాడు: **వహువ యతవల్ల స్వాలిహీన్** (ఆరాఫ్:197) "మరియు ఆయన నీతిమంతులను రక్షిస్తాడు". ఒక హదీసులో సర్వశక్తిమంతుడైన అల్లాహ్, నిష్టాపరులచేతులు, వారు చూసే కళ్ళు, వారు వినే చెవులు మరియు వారు నడిచే పాదాలు అవుతాడని చెప్పబడింది. మరొక హదీసులో, ఇలా ప్రస్తావించబడింది: "నా స్నేహితుడిపై శత్రుత్వం కలిగి ఉన్న ఎవరైనా, నాపై యుద్ధానికి సిద్ధం కావాలి." మరో చోట, ఎవరైనా దేవుని స్నేహితుడిపై దాడి చేసినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ వ్యక్తిపై తన పిల్లను లాక్కున్న సింహంలా క్రూరంగా దాడి చేస్తాడని ప్రస్తావించబడింది. వారు (అ) ఇలా అన్నారు: సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయను ఈ విధంగానే లభిస్తుంది. ఒక వ్యక్తి దేవుని వైపు ఒక అడుగు వేసినప్పుడు, అతను వారి వైపు ముందుకు సాగుతాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయ అందరికీ లభించదు. అందువల్ల, ఆయన దయను పొందే ఎవరైనా దానికి స్పష్టమైన సంకేతం అవుతారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మద్దతుగా గొప్ప సంకేతాలు చూపించబడ్డాయి మరియు ఆయన శత్రువులు ఆయనను నాశనం చేయడానికి అవిశ్రాంత ప్రయత్నాలు చేసినప్పటికీ, వారి పథకాలు ఏవీ విజయవంతం కాలేదు. వారు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయడానికి ఎంతో కుట్ర పన్నారు, చివరికి అలాంటి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మరల ఇలా తెలిపారు. తమ హృదయాలలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ప్రేమ మరియు భక్తిని నిరంతరం పెంపొందించుకోవాలి మరియు దీనిని సాధించడానికి నమాజ్ కంటే గొప్ప మార్గం మరొకటి లేదు. నిజమైన భక్తి యొక్క సారాంశం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు తమ సద్గుణాలను సమర్పించడం మరియు అతని ఆరాధన యొక్క సరైన హక్కులను నెరవేర్చడంలో ఉంది మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నమాజ్ కంటే గొప్ప మార్గం మరొకటి లేదని పేర్కొన్నారు. ఈ విధంగా, మనం రంజాన్ మాసం గుండా వెళ్ళాము, మన ప్రార్థనలలో వివిధ దశలను అనుభవించాము మరియు మన సద్గుణాలను మెరుగుపరుచుకున్నాము. ఈ పద్ధతులను కొనసాగించడం ఇప్పుడు చాలా అవసరం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయను పొందడానికి, ఈ సద్గుణ అలవాట్లు మన జీవితాల్లో శాశ్వత భాగంగా మారాలి. ఇది లేకుండా, మనుగడ లేదు. మరల ఇలా తెలిపారు. ఉపవాస మాసం సంవత్సరానికి ఒకసారి వస్తుంది, మరియు జకాత్ సంపద ఉన్న వారికి మాత్రమే తప్పనిసరి (ప్రతి ఒక్కరూ జకాత్ చెల్లించరు), ఇది కూడా ఒక ధర్మం, కానీ నమాజ్ ప్రతి ఒక్కరికీ రోజుకు ఐదుసార్లు ప్రాథమిక విధి. ధనవంతులైనా, పేదవారైనా, చిన్నవారైనా, పెద్దవారైనా, ప్రతి ఒక్కరు ప్రార్థనలు చేయాలి. మీ ప్రార్థనలను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దు. వాటిని పదే పదే చదవండి మరియు పూర్తి శ్రద్ధతో నమాజ్ చేయండి, మీరు అపారమైన శక్తిని కలిగి ఉన్న వ్యక్తి ముందు నిలబడి ఉన్నారని దృష్టిలో ఉంచుకుని, అతను కోరుకుంటే, అతను మీ ప్రార్థనను క్షణంలో అంగీకరించగలడు. దేవుని సన్నిధిలో తాను నిలబడతానని భావించేంత దృఢమైన విశ్వాసం ఉండాలి. అతను సర్వశక్తిమంతుడు, అతను కోరుకుంటే, అతను ఏ క్షణంలోనైనా మీ ప్రార్థనలను అంగీకరించగలడు. మరల ఇలా తెలిపారు. ప్రాపంచిక పాలకులు ఖజానాలపై ఆధారపడి ఉంటారు మరియు ఎక్కడ ఖజానా ఖాళీ అవుతుందో అని వారు నిరంతరం ఆందోళన చెందుతారు. అయిపోతుందనే చింతన వారికి ఉంటుంది. వారి ఖజానా నింపబడుతుంది. అదే సమయంలో, తాము స్వేచ్ఛగా ఖర్చు చేస్తే, అవి త్వరలోనే ఖజానా ఖాళీ అయిపోతుందని వారు ఆందోళన చెందుతారు. ఒకప్పుడు తనను తాను సంపన్న దేశంగా భావించి, ఎప్పటికీ తగ్గని సమృద్ధిగా సంపదలు ఉన్నాయని నమ్మిన పాశ్చాత్య ప్రపంచం నేడు తీవ్ర ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. వారి ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోతున్నాయి, ద్రవ్యోల్బణం పెరుగుతోంది, పాకిస్తాన్ రూపాయి విలువ తగ్గుతోంది, పౌండ్ విలువ తగ్గుతోంది మరియు డాలర్ విలువ కూడా తగ్గుతోంది. పూర్తి గందరగోళం మరియు అనిశ్చితి స్థితి ఉంది, అందుకే వారు అనేక ఆంక్షలు విధించారు. ఇందుకు భిన్నముగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఖజానా ఎల్లప్పుడూ నిండి ఉంటుంది. ఒక వ్యక్తి ఆయన ముందు అచంచలమైన

నిశ్చయతతో నిలబడాలి. అల్లాహ్ సర్వశక్తిమంతుడని మరియు ఆయన సంపదలు శాశ్వతంగా సమృద్ధిగా ఉన్నాయని వారు దృఢంగా నమ్మాలి. అవి ఎప్పటికీ తరిగిపోవు. ఒకరు ఈ నిశ్చయతను పెంపొందించుకున్నప్పుడే అల్లాహ్‌ను యాచించగలడు. మరల సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రార్థనలను అంగీకరించి వాటిని వెంటనే మంజూరు చేసే శక్తిని కలిగి ఉంటాడు. మరల ఇలా తెలిపారు. ఆలకించు, అన్నీ తెలిసిన, మరియు అన్నీ తెలిసిన వ్యక్తి ముందు నిలబడి ఉన్నారని నిశ్చయత కలిగి ఉండాలి. ఒకవేళ ఆయన అనుగ్రహం మరియు దయ కారణంగా, ఆయన దానిని వెంటనే అనుగ్రహించినా, అనుగ్రహించగలడు. ఒకరు ఎంతో వినయంతో ప్రార్థించాలి మరియు ఆశను కోల్పోకూడదు. ఆపోహకు గురికాకూడదు. ఈ విధంగా, ప్రార్థించినచో ఒకరు త్వరలోనే సంతృప్తిని అనుభవిస్తారు మరియు దేవుని అనుగ్రహాలను పొందుతారు. ఒకరు ఈ స్థితిని అభివృద్ధి చేసుకుంటే, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఈ శుభములను పొందుతారు మరియు వారికి దేవుడు లభిస్తాడు. ఇది మనం అవలంబించాల్సిన పద్ధతి. అయితే, అన్యాయస్థుల మరియు అతిక్రమణదారుల ప్రార్థనలు అంగీకరించబడవు ఎందుకంటే వారు సర్వశక్తిమంతుడైన దేవుని పట్ల నిర్లక్ష్యంగా ఉంటారు. ఒక కొడుకు తన తండ్రిని పట్టించుకోకపోతే మరియు పనికిమాలినవాడైతే, తండ్రి అతనిని పట్టించుకోడు. అలాంటప్పుడు దేవుడు ఎందుకు పట్టించుకోవాలి.

**(మల్ఫూజాత్, వాల్యూమ్. 4, పేజీలు. 400-402, ఎడిషన్ 1984)**

మరల వారు (అ) ఇలా తెలిపారు. మన జమాత్ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో నిజమైన బంధాన్ని ఏర్పరచుకోవాలి మరియు వారి విశ్వాస బలాన్ని నిశ్చయంగా పెంపొందించుకోవడానికి కృషి చేయాలి. నేను వచ్చిన ఉద్దేశ్యం ఇదే. ఈ ఉద్దేశ్యం నెరవేర్చుటకు ప్రయత్నించనిచో నా బైఅత్ చేయడంలో అర్థం లేదని వారు అన్నారు. కాబట్టి, మన సద్గుణాలను పెంచుకోవడానికి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మనం కృషి చేయాలి. ఇదే మన జీవిత ఉద్దేశ్యం, మరియు ఈ జమాత్ విజయాన్ని సాధించడంలో ఇది మనకు సహాయపడుతుంది. ఇది మనల్ని కష్టాలు మరియు ఆపదల నుండి కాపాడుతుంది మరియు దీని ద్వారా, ఇన్షా-అల్లాహ్, జమాత్ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాగ్దానం చేసిన దశకు చేరుకునే వరకు అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. మరల ఇలా తెలిపారు. మసీహ్ మౌవూద్ (అ) కర్తవ్యాలలో ప్రధానమైన కర్తవ్యం, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం కాలంలో చూపబడిన సంకేతాలను, అదే పరంపరను కొనసాగిస్తూ, నేడు కూడ ప్రదర్శించడం. స్వయముగా అల్లాహ్‌యే అభివృద్ధి సంకేతాలను చూపుతున్నాడు. నేటికి కూడ చూపుతునే ఉన్నాడు. మరల ఇలా తెలిపారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన ప్రార్థనలను వింటాడు మరియు వాటికి సమాధానం ఇస్తాడు అని నిరూపించడానికి. ఆయన సహాయం మనతో ఉందని ప్రదర్శించడానికి ఆయన ఈ సంకేతాలను మనకు చూపిస్తాడు. మరల ఇలా తెలిపారు. నా రాకకు రెండవ ఉద్దేశ్యం మనిషికి మరియు దేవునికి మధ్య సంబంధాన్ని ఏర్పరచడం . ఒకటి అల్లాహ్ పని అల్లాహ్‌ది. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వాగ్దానం చేసినట్లుగా ఒక పనిని నెరవేరుస్తున్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనకు అప్పగించిన రెండవ పని. అల్లాహ్‌కు కృతజ్ఞతగల భక్తులుగా ఉండటం, అతని ఆరాధన హక్కును చెల్లించవలెను. తమ విశ్వాసంలో పురోగతి సాధించవలెను. ఇది జరిగినప్పుడు, మనం అల్లాహ్ యొక్క శుభములను పొందుతాము మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ యొక్క ఉద్దేశ్యంకు న్యాయం చేసే వారిలో మనం ఉంటాము.

మరల ఇలా తెలిపారు. మన జమాత్ సభ్యులు తమ విశ్వాసాన్ని పెంచుకోవాలి. అల్లాహ్ పట్ల నిజమైన నిశ్చయత మరియు అవగాహనను పెంపొందించుకోవాలి. సత్కార్యంలో సోమరితనం మరియు అలసత్వాన్ని ప్రదర్శించకూడదు. ఒకవేళ సోమరితనం ఉంటే, అప్పుడు వజూ చేయడం కూడా ఇబ్బందిగా అనిపిస్తుంది, ఇక తహజ్జుద్ ఎలా చేయగలడు. ఒకవేళ సత్కార్యములు చేసే సామర్థ్యం అభివృద్ధి చెందకపోతే మరియు మంచి పనులలో పోటీ పడాలనే మక్కువ లేకపోతే, నాతో సహవాసం చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. మనం మనలో మార్పు తీసుకురాకపోతే, సద్గుణాలు చేయాలనే మక్కువ లేకపోతే, అల్లాహ్ ఆరాధనను అభివృద్ధి చేసుకోవడంలో లేదా ఉన్నతమైన నైతికతలను ప్రదర్శించడంలో మక్కువ లేకున్నచో నా బైఅత్ చేయడంలో ప్రయోజనం ఉండదు.

మరల ఇలా తెలిపారు. ఈ బోధనలను తమ ప్రవర్తనా నియమావళిగా భావించే వారు, తమ శక్తి సామర్థ్యాల ప్రకారం వారిపై చర్య తీసుకోవడానికి ప్రయత్నించేవారు మాత్రమే మాత్రమే నా జమాత్‌లోకి ప్రవేశిస్తారు. అయితే, పేరుకు మాత్రమే బైఅత్ చేసి, బోధనల ప్రకారం వ్యవహరించని వారు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ జమాత్‌ను ప్రత్యేక జమాఅత్‌గా చేయాలని నిర్ణయించుకున్నాడని, కావున కేవలం పేరును వ్రాసుకోవడం ద్వారా ఎవరూ ఈ జమాత్‌లో ఉండలేరని గుర్తుంచుకోవాలి. అటువంటి వ్యక్తికి చివరికి దూరం అయ్యే దురదృష్టకర సమయం వస్తుంది మరియు ఖచ్చితంగా దూరమై పోతాడు. అందువల్ల, సాధ్యమైనంత వరకు, ఇవ్వబడిన బోధన ప్రకారం మీ కార్యాచరణను రూపొందించండి. మరల ఇలా తెలిపారు. కర్మలు రెక్కల లాంటివి. కృషి లేకుండా, ఒక వ్యక్తి ఆధ్యాత్మికత యొక్క ఎత్తులకు ఎగరలేడు. పక్షులు తమ రెక్కలతో ఆకాశంలో ఎగురుతున్నట్లుగా, ఆధ్యాత్మిక స్థాయిలో ఎదగడానికి కర్మలు కూడా అవసరం. కర్మల ద్వారానే ఒకరు పైకి ఎగరగలరు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు దగ్గరగా రాగలరు. సత్కార్యాములు లేకుండా ఎవరు కూడ ఆధ్యాత్మిక ఎదుగుదలకు చేరుకోరు. ఉన్నత లక్ష్యాలను సాధించలేరు. అల్లాహ్ తాలా కృషితో వాటిని ముడివేశాడు. మరల ఇలా తెలిపారు. పక్షులు అవగాహన మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వాటి సహజ స్వభావంలో ఉంచిన జ్ఞానం మరియు అవగాహనను అవి ఉపయోగించకపోతే,అవి తమ పనులను నెరవేర్చలేవు. అవి చేయలేవు. ఉదాహరణకు, ఒక తేనెటీగకు అవగాహన లేకపోతే, అది తేనెను పీల్చుకోలేవు. అదేవిధంగా, దూత పావురాలు (ఒకప్పుడు విస్తృతంగా ఉపయోగించే సందేశాలను మోసే పావురాలు) కొంతవరకు తమ అవగాహనను ఉపయోగించేవి. సందేశాన్ని అందించడానికి అవి చాలా దూరం ప్రయాణిస్తాయి. అదేవిధంగా, పక్షులతో అద్భుతమైన పనులు తీసుకోబడతాయి. అందువల్ల, ఒక వ్యక్తి మొదట తమ అవగాహనను ఉపయోగించడం మరియు వారు చేయబోయేది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణంగా ఉందా లేదా అది అల్లాహ్ ప్రీతి కోసమేనా అని ఆలోచించడం అవసరం. ఒకరు దీనిని దృష్టిలో ఉంచుకుని తమ అవగాహనను ఉపయోగించినప్పుడు, చేతులతో పని చేయడం తప్పనిసరి. ఆచరణాత్మకముగా వ్యవహరించడం తప్పనిసరి. ముందుగా ఆలోచించాలి. అవగాహనను పెంచుకోవాలి. నేను తలపెట్టినట్టి సత్కార్యములకు సత్ఫలితాలు వెలువడుతాయని భావించాలి. ఇవి అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణముగా ఉన్నాయా? లేవా? అని చూసుకోవాలి. ఆ తరువాత ఆచరించాలి. సోమరితనం లేదా నిర్లక్ష్యంగా ఉండకూడదు. బోధనలు సరైనవిగా ఉన్నాయా? అని నిర్ధారించుకోవడం అవసరం. కొన్నిసార్లు, బోధనలు సరైనవి అయినప్పటికీ, మనిషి తన మూర్ఖత్వం మరియు అజ్ఞానం ద్వారా లేదా వేరొకరి అల్లరి మరియు అబద్ధాల కారణంగా మోసపోతాడు. కొన్నిసార్లు సాతాను ఒక వ్యక్తిని మోసం చేసే అవకాశం కూడా ఉంది. కొన్నిసార్లు ఈ బోధన విషయంలో ఒక వ్యక్తి మోసపోవచ్చని అర్థం చేసుకోవాలి. అందువల్ల, ఒక అహ్మదీ తన పనులను నెరవేర్చడానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క సాన్నిహిత్యాన్ని పొందడానికి ప్రయత్నించడం చాలా ముఖ్యం, మరియు అతను తన మనస్సును శుభ్రం చేసుకుని ఆలోచించాలి.

**(మల్ఫూజత్, వాల్యూమ్. 4, పేజీలు. 438-440, ఎడిషన్ 1984)**

ముందుగా విశ్లేషించాలి. ఆ తరువాత దాని గురించి ఆలోచించాలి, ప్రార్థించాలి మరియు తరువాత పనిని ప్రారంభించాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆనందాన్ని పొందడమే ఏకైక ఉద్దేశ్యం. మనం ఈ విషయాల ప్రకారం నడుచుకున్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ ఉద్దేశ్యాన్ని నెరవేర్చిన వారమవుతాము. మరొక చోట తమ ప్రార్థనల స్థాయిని పెంచుకోవడంను గూర్చి సూచిస్తూ ఇలా తెలిపారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రేమలో పూర్తిగా పాలుపంచుకోవాలి. ఎందుకంటే వాస్తవానికి ఇది దేవుని ఏకత్వంను స్థాపిస్తుంది. ఈ ప్రయోజనం కోసం, మీరు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రేమిస్తున్నారని మరియు దేవుని ఏకత్వంను స్థాపించాలని కోరుకుంటున్నారని ప్రకటించినప్పుడు, దానిని నిరూపించడం అవసరం. అందుకే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు అర్జించడం అవసరం. ఇలా జరిగినపుడు మనం దేవుని ఏకత్వంను మరియు అందుకోసం పనిచేసేవారికి మరియు దానిని వ్యాప్తి చేసేవారికి నిజమైన అనుచరులుగా ఉంటాము.

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 3, పేజీ. 187, ఎడిషన్ 1984)**

మరల సర్వశక్తిమంతుడైన దేవుడిని ప్రేమించడం అంటే ఏమిటో వివరిస్తూ, వారు (అ) ఇలా తెలిపారు. అనగా, తమ తల్లిదండ్రులు, భార్య, పిల్లలు మరియు తమ మనస్సు ప్రతి ఒక్కదానిపై కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రీతికి ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షిప్తంగా, చెప్పాలంటే పవిత్ర ఖురాన్ ఇలా పేర్కొంది: **ఫజ్‌కురుల్లాహ**

**క జిఖ్‌రికుం అబాఅకుం అవ్ అషద్ద జిక్‌రన్ (బఖర:201)** అనగా మీరు మీ తండ్రులను గుర్తుంచుకున్నట్లే అంతకంటే గొప్పగా మరియు ఎక్కువ ప్రేమతో అల్లాహ్‌ను స్మరించుకోండి. మరల ఇలా తెలిపారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయం గలదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనను తండ్రిగా సంబోధించాలని బోధించలేదు. క్రైస్తవుల మాదిరిగా మోసపోకుండా ఉండాలంటే ఆయనను తండ్రిగా సంబోధించకూడదని ఆయన బోధించాడు. పైన పేర్కొన్న బోధన మన తండ్రుల పట్ల మనకున్న ప్రేమ కంటే దేవుని ప్రేమను తక్కువ స్థాయిలో ఉంచుతుందని ఎవరైనా అభ్యంతరం లేవనెత్తితే, సర్వశక్తిమంతుడైన దేవుడు **అషద్ద జిక్‌రన్** అనే పదాలను ఉపయోగించి ఈ అభ్యంతరాన్ని తొలగించాడు. ఈ పదాలు ఉపయోగించబడకపోతే, ఈ అభ్యంతరం బరువుగా ఉంటుంది, కానీ పైన పేర్కొన్న పదబంధం ఈ సంభావ్య విమర్శను పరిష్కరించింది. అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మీ తండ్రి కంటే ఎక్కువగా గుర్తుంచుకోవాలని ఆదేశిస్తున్నాడు. మరల ఇలా తెలిపారు. నిజమైన దైవ ఏకత్వంను స్థాపించడానికి, సర్వశక్తిమంతుడైన దేవుని పట్ల ప్రేమలో పూర్తిగా పాలుపంచుకోవడం అవసరం. ఆచరణాత్మక అంశంలో పూర్తి అయ్యే వరకు ఈ ప్రేమను స్థాపించలేము. కేవలం మౌఖిక ప్రకటనలు ఏమీ నిరూపించవు. ఒక వ్యక్తి 'తీపి' అనే పదాన్ని నిరంతరం పునరావృతం చేస్తే, ఇది తీపి యొక్క వాస్తవ రుచిని ఎప్పటికీ భర్తీ చేయదు. తీపి అనే పేరు తీసుకోవడం ద్వారా మాత్రమే తీపిని రుచి చూడలేరు. అదేవిధంగా, ఎవరైనా ఒకరితో తమ స్నేహాన్ని మాటలతో ప్రకటించి, ప్రకటించి, సమయం అవసరమైనప్పుడు సహాయం మరియు మద్దతు ఇవ్వడానికి నిరాకరించినట్లయితే, వారు నిజమైన స్నేహితుడిగా పరిగణించబడరు. అదే విధంగా, దేవుని ఏకత్వంను మాటలలో మాత్రమే ప్రకటించి, ప్రేమను మౌఖిక అర్థంలో మాత్రమే వ్యక్తీకరిస్తే, దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. వాస్తవానికి, బోధన యొక్క ఈ అంశం మౌఖిక ప్రకటన కంటే ఆచరణాత్మక వ్యక్తీకరణను ఎక్కువగా కోరుతుంది. దీని అర్థం మౌఖిక ధృవీకరణకు విలువ లేదని కాదు. మౌఖిక ప్రకటనలను ఆచరణాత్మక వ్యక్తీకరణతో ధృవీకరించాలని హైలైట్ చేయడమే తన ఉద్దేశ్యం అని వారు (అ) చెప్పారు. కాబట్టి, ప్రతి ఒక్కరు తమ జీవితాన్ని దేవునికి అంకితం చేయడం అవసరం. ఇదే ఇస్లాం. మసీహ్ మౌవూద్ అవతరణ ఉద్దేశ్యం ఇదే. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నేటి కాలంలో ఈ ప్రయోజనం కోసం ప్రవహించేలా చేసిన చెలిమ వ్దకు చేరుకోని వ్యక్తి నిస్సందేహంగా, అణగారినవాడిగా మిగిలిపోతాడు.

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 3, పేజీలు. 188-189, ఎడిషన్ 1984)**

మరల ఇలా తెలిపారు. అల్లాహ్ యొక్క దైవ ఏకత్వంను స్థాపించడానికి, మీరు మీ జీవితాలను తదనుగుణంగా రూపొందించుకోవాలి. దీని అర్థం మీరు మీ జీవితాన్ని అధికారికంగా జమాత్‌కు అంకితం చేయాలని కాదు. బదులుగా, ఇది మీ జీవితాలను బోధనలను ఆచరించడానికి మరియు అల్లాహ్ యొక్క సందేశాన్ని ప్రచారం చేయడానికి అంకితం చేయడాన్ని సూచిస్తుంది, మీ జీవితాలు పూర్తిగా అల్లాహ్ కోసమే అని స్పష్టమయ్యే విధంగా మిమ్మల్ని మీరు రూపొందించుకోవడం. ఈ విధంగా మీ జీవితాలను రూపొందించడం ద్వారా మాత్రమే మీరు నిజంగా విజయం సాధించగలరు. మరల ఇలా తెలిపారు. మన జీవితాల ఉద్దేశ్యంగా అర్థం చేసుకోవాలి. కేవలం ప్రాపంచిక లాభాలను సంపాదించడం కోసమే కాకుండా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన తర్వాత, మీరు ప్రపంచ వ్యాప్తంగా అల్లాహ్ యొక్క ఏకేశ్వరత్వంను స్థాపించడానికి మరియు వ్యాప్తి చేయడానికి మీ పూర్తి సామర్థ్యంతో కృషి చేయాలి. ఈ మనస్తత్వంతో, జమాత్‌లోని ప్రతి సభ్యుడు చురుకుగా తమ పాత్రను పోషిస్తారు, అల్లాహ్ యొక్క ఏకేశ్వరత్వం యొక్క పతాకాన్ని ఎగురవేయడానికి మరియు మానవాళిని దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం పతాకం కిందకు తీసుకురావడానికి ప్రయత్నిస్తారు. అందువల్ల, ఈ రంజాన్ సందర్భంగా, మనం ఆరాధన, ఆదర్శప్రాయమైన నైతికత, ధర్మబద్ధమైన పనులు చేయడం మరియు అల్లాహ్ యొక్క ఏకేశ్వరత్వంను వ్యాప్తి చేయడంపై దృష్టి పెడతామని ప్రతిజ్ఞ చేసాము. అయితే, ఈ ప్రయత్నాలు రంజాన్ ముగింపుతో ముగియకూడదు. అవి ఏడాది పొడవునా కొనసాగాలి. ఈ కొనసాగింపును కొనసాగించడం ద్వారా మాత్రమే మన జీవితాల నిజమైన లక్ష్యాన్ని సాధించగలం. లేకపోతే, అల్లాహ్ మరియు దైవ ప్రవక్త (స) ఆజ్ఞాపించినట్లుగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యం నెరవేరదు. మనం ఈ లక్ష్యాన్ని సాధించలేము మరియు ఈ బైఅత్ ద్వారా మసీహ్ మౌవూద్ (అ) గారి ఆశీర్వాదాలను పొందలేము. అందువల్ల, బైఅత్‌తో మనలో ఒక ప్రత్యేకమైన పరివర్తనను తీసుకురావడానికి మనం కట్టుబడి ఉన్నామని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఈ రంజాన్ మాసంలో చేసిన ప్రార్థనలు మరియు అలవర్చుకున్న సద్గుణాలు మన జీవితాల్లో జీవితాంతం ఒక భాగంగా మారాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " ఒకవేళ మీరు ప్రపంచీకుల వలే జీవనం కొనసాగిస్తే, దాని వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. మీరు నా చేతిలో పశ్చాత్తాపం చెందారు మరియు నా చేతిలో పశ్చాత్తాపం మరణాన్ని కోరుతుంది, తద్వారా మీకు కొత్త జీవితం లభిస్తుంది. మీ బైఅత్ హృదయం నుండి రాకపోతే, అది ఎటువంటి ఫలితాన్ని ఇవ్వదు. నా బైఅత్ చేయడంలో, దేవుడు మీ హృదయాల సాక్ష్యాన్ని కోరుకుంటాడు. అందువల్ల, ఎవరైతే నన్ను నిజమైన హృదయంతో అంగీకరించి, వారి పాపాల నుండి హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడతారో, క్షమించేవాడు మరియు దయగల దేవుడు ఖచ్చితంగా వారి పాపాలను క్షమించి, వారిని నవజాత శిశువులా పవిత్రంగా చేస్తాడు. అలాంటి స్థితిలోనే దేవదూతలు వారిని రక్షిస్తారు." వారు (అ) ఒక ఉదాహరణను ఇచ్చారు. "ఒక గ్రామంలో ఒక్క నీతిమంతుడైనా ఉన్నచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్, ఆ వ్యక్తి యొక్క భక్తి పట్ల గౌరవంతో, గ్రామాన్ని నాశనం నుండి రక్షిస్తాడు. అయితే, విధ్వంసం వచ్చినప్పుడు, అది అందరినీ ఆవరిస్తుంది, అయినప్పటికీ అల్లాహ్ తన దాసులను రక్షించడానికి మార్గాలను చూపిస్తుంటాడు. ఒక్క నీతిమంతుడు ఉన్నా కూడా అతని కోసం ఇతరులు కాపాడబడుతారు. ఇది అల్లాహ్ సాంప్రదాయం. "

**(మాల్ఫుజాత్, వాల్యూమ్. 3, పేజీ. 262, ఎడిషన్ 1984)**

ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, మనల్ని, మన భవిష్యత్ సంతానాన్ని, మిగిలిన మానవాళిని రక్షించుకోవడానికి మనం కృషి చేయాలి. మరియు ప్రపంచంలో దేవుని ఏకత్వంను స్థాపించడానికి మరియు ప్రపంచాన్ని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) జెండా కిందకు తీసుకురావడానికి మనం కృషి చేయాలి. మనలో మనం శాశ్వత మార్పును తీసుకురావాలి మరియు నిరంతర ప్రార్థనలను మన జీవితాల్లో భాగంగా చేసుకోవాలి, తద్వారా మనం మనల్ని మరియు సాధారణంగా ప్రపంచాన్ని రక్షించుకోగలుగుతాము. ఎందుకనగా ప్రపంచం విధ్వంసం వైపు చాలా వేగంగా పయనిస్తోంది. అల్లాహ్ కోరుకున్నచో వారి హృదయాలలో పరివర్తన తీసుకురావడం ద్వారా ప్రపంచాన్ని సంస్కరించడానికి అతను అలాంటి మార్గాలను ఏర్పాటు చేయగలడు మరియు తద్వారా వారు విధ్వంసం నుండి రక్షించబడతారు. మరియు విధ్వంసం జరగబోతుంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విశ్వాసులను మరియు విశ్వసించే వారిని రక్షించుగాకా!. దీని నుండి రక్షించబడాలంటే, మనం నిరంతరం అల్లాహ్ దయను పొందే విధంగా మన పనులను నిర్వహించడం చాలా అవసరం. మన ఆరాధనను ఎలా సజీవంగా ఉంచుకోవాలో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో బంధాన్ని ఎలా ఏర్పరచుకోవాలో, ధర్మమార్గాన్ని ఎలా అనుసరించాలో, ఉన్నత నైతికతలను ఎలా ప్రదర్శించాలో, ప్రపంచంలో దేవుని ఏకత్వాన్ని ఎలా స్థాపించాలో మరియు ప్రపంచాన్ని మరియు మనల్ని మనం ఎలా నాశనం నుండి కాపాడుకోవాలో అర్థం చేసుకునే సామర్థ్యాన్ని దేవుడు మనకు ప్రసాదించుగాకా!. ఈ అంశాలన్నింటినీ మనం నెరవేర్చి, ఈ అవగాహనను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే మనం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ హక్కును చెల్లించిన వారము అవుతాము. అల్లాహ్ మన ప్రతిజ్ఞ యొక్క సరైన హక్కులను నెరవేర్చడానికి మనకు సహాయం చేయును గాకా! ఈ రంజాన్ మనకు ఆశీర్వాదాల మూలంగా ఉండి, మనకు దయ, కృప మరియు ఆశీర్వాదాలను ప్రసాదించుగాకా!. రంజాన్ యొక్క మిగిలిన రోజులు మరియు తదుపరి రంజాన్ వరకు రాబోయే సంవత్సరం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఆరాధించడానికి మరియు ఆయన సృష్టి యొక్క హక్కులను కూడా నెరవేర్చే విధంగా ఉండాలి. అల్లాహ్ మనకు అలా చేయగల సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఉపదేశములు

ఒక అంతర్జాతీయ సంస్థగా చూచినచో నిశ్చయముగా అహ్మదియ్య జమాఅత్ అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న జమాఅత్ అని నేనంటిని. ఇప్పుడీ విషయమును ఇతరులు కూడ నమ్ముచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఇదొక నిదర్శనము. ఒక కుగ్రామము నుండి వెలువడిన పిలుపు నేడు ప్రపంచములోని ప్రతి గ్రామము, పట్టణములో మారుమ్రోగుచున్నది. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తించబడునని ఒక సాధారణ వ్యక్తి ఆలోచించలేడనే విషయమును మనము తలచుకున్నప్పుడు దీని స్థాయి మరింత అధికమగును. అహ్మదియ్య జమాఅత్ ప్రపంచములో గుర్తింపు పొందు ఒక సమయము వచ్చునని, ఇది అల్లాహ్ తాలా సహాయముతో విస్తరించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనములలో, తమ ఉపదేశములలో అల్లాహ్ తాలాతో వార్తనందుకొని ఎంతో నమ్మకముగా తెలిపిరి. వారొకసారి ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఈ సంస్థను వ్యాపింపజేయుచున్నాడు, ఈ సంస్థను ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా తలచెను. మరొక కథనము ప్రకారము వారిట్లనిరి. క్రమ క్రమంగా అల్లాహ్ తాలా ఈ సంస్థను పెంచును. తుదకు ఇది అన్నిటిపై విజయము సాధించును. క్రమంగా చేయుట అల్లాహ్ తాలా సాంప్రదాయము. మన జమాఅత్ ప్రగతి చెందుచున్న విధముగా ఏ వృక్షము ఫలమునందించదు. ఇది అల్లాహ్ తాలా సంకేతము, మహిమ.

మేము ఈ విశ్వాసముపైనే యున్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు ప్రతి అహ్మదీ నిశ్చయముగా ఈ విశ్వాసముపైనే యుండును. ఒక చిన్న, మారుమూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపును అల్లాహ్ తాలా కేవలము 125 సం॥లలోనే ప్రపంచములోని నలుమూలలకు వ్యాపింపజేయడమే కాక విధేయుల సంస్థలను స్థాపించు చున్నాడు. అవి వారి పట్ల విధేయత, విశ్వసనీయతలో పెరుగుచున్నవి. ఆ అల్లాహ్ తాలాయే తన అనుగ్రహముతో ఆపదలు దూరము చేయడంతో ఈ సంస్థ అన్నిటిపై విజయము సాధించునను విషయము కూడ పూర్తి అగును. ఇన్షాఅల్లాహ్. ఇప్పుడు ఈ సంస్థ వ్యాపించుచున్న కాలము నుండి మనము వెళ్లుచున్నాము. ఇప్పుడీ క్రమేణ ప్రగతి ప్రపంచానికి కూడ కనిపించుచున్నది. అందుకే ప్రపంచములో అన్నిటి కంటే వేగంగా ప్రగతి చెందుచున్న సంస్థ అని ఈ పాత్రికేయుడు నన్ను ప్రశ్నించెను. వేరే ప్రాంతములలో ఈ ప్రశ్న అడుగుతారు. అహ్మదియ్య జమాఅత్ అతి వేగముగా ప్రగతి చెందుచున్నదని అంగీకరింతురు. నిస్సందేహముగా ఆపదలు కూడ ఎదురగుచున్నవి. కాని బైఅత్‌ల గురించి, బైఅత్ చేయు వ్యక్తుల సంఘటనలను తెలుపు ప్రపంచ నలుమూలల నుండి వచ్చుచున్న నివేదికలను చూసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యతిరేకత ఎంత వరకు చేరినదని, అల్లాహ్ తాలా వారి సహాయములో ఎటువంటి దృశ్యములను చూపుచున్నాడని ఆశ్చర్యము కలుగును. ఇదొక మానవ సృష్టి అయినచో ఎప్పుడో అంతము కావలసియుండెను, దీని అసత్య రహస్యము బహిర్గతము కావలసియుండెను, కాని ఇది అంతమయ్యే బదులు అల్లాహ్ తాలా ప్రగతిని చూపుచున్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతము చూపుచున్నాడు, ప్రజలను ఎలా పట్టుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లోకి తీసుకొచ్చుచున్నాడో చూచి ఆశ్యర్యము కలుగును. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో సత్య స్వప్నములు అధికమగుచున్నవి. స్వప్నము ద్వారా ప్రజలకు తెలుపాలని అల్లాహ్ తాలా ఆశించుచున్నట్లు తెలియుచున్నది. ఆకాశములో మిడుతల వలె దేవదూతలు సంహరించుచున్నారు. నమ్ముము, నమ్ముమని వారు హృదయములలో ఆలోచన కలిగించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సత్యమైన అవతారులని, ప్రవక్త అని తెలుపుటకు అల్లాహ్ తాలా మసీహ్, మహ్దీ తరువాత ఖిలాఫత్ వ్యవస్థను జారీ చేసెను. అది కూడ అల్లాహ్ తాలా సహాయము పొందుచున్నది. అది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యమును కొనసాగించును. ఖలీఫాలను కూడ స్వప్నములో చూపించి మార్గదర్శనము చేయును.

సత్యమును అర్థము చేసుకొంటున్న వీరు అదృష్టవంతులు. వారి హృదయ స్థితిని చూచి అల్లాహ్ తాలా వారికి మార్గదర్శనము చేయును. ఇప్పుడు తెలిపిన కొందరి వ్యక్తుల సంఘటనలతో ఇది స్పష్టమైనది. కాని తమను ధార్మిక విద్యావంతులని భావించు వారు దీని నుండి దూరముంటున్నారు. ఒక సారి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రొత్తగా బైఅత్ చేసిన వ్యక్తుల మధ్య కూర్చొని యుండగా ప్రేమపూర్వకంగా వారితో ఇట్లనిరి. మీరు చాలా అదృష్టవంతులు. పెద్ద పెద్ద మౌల్వీలకు అల్లాహ్ తాలా తలుపులను మూసివేసి, మీ కొరకు తెరిసెను. ఇక్కడ కూర్చున మీపై, ప్రపంచములో వ్యాపించియున్న వారిపై కూడ అల్లాహ్ తాలా ఉపకారము గలదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహము అల్లాహ్ తాలా మీకందించెను. నేనింతకు ముందు అనేక సార్లు చెప్పినట్లు మనము అల్లాహ్ తాలా ఈ ఉపకారమును గుర్తుంచుకోవలెను, అందుకు కృతజ్ఞతలు తెలుపవలెను.

జమాఅత్‌లో చేరిన వారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. మన జమాఅత్‌నే చూడుము. వీరంతా మన వ్యతిరేకుల నుండే వచ్చిరి. ప్రతి రోజు బైఅత్ చేయుచున్నవారు వారిలో నుండే వచ్చుచున్నారు. వీరిలో ప్రతిభ, అనుగ్రహము లేనిచో ఎలా వచ్చుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. బైఅత్ చేయువారి ఇటువంటి అనేక ఉత్తరములు వచ్చుచుండును. గతములో నేను దూషించేవాడిని, కాని నేనిప్పుడు పశ్చత్తాపము చెందెదను, నన్ను క్షమించగలరు.

నేడు కూడ అనేకుల వైఖరి వ్యతిరేకంగా యుండెను. కానిప్పుడు విధేయతలో ప్రగతి చెందుచున్నారు.

జమాఅత్ ఈ సంకేతములను చూస్తున్నది. నిస్సందేహముగా ఈ సంఘటనలు మన విశ్వాసమును మరింత దృఢపరచును. హృదయములను కాంతివంతము చేయుటకు నమ్మక శక్తిని పెంచుట, తమ విశ్వాసములను దృఢపరచవలసిన అవసరమున్నదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు ఉపదేశించిరి. మన నమ్మక శక్తి పెరుగుచున్నదా? మన హృదయములు కాంతివంతమగుచున్నాయా ? ధర్మము వైపు మనకు ఆకర్షణ గలదా ? మనము ఇస్లామీయ ఆజ్ఞలను పాటించుచున్నామా ? అని మనలోని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

మన ధార్మిక స్థితులవైపు దృష్టి మళ్లించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుము. అల్లాహ్‌తో ఎన్నడు నిరాశ చెందకుము. విశ్వాసుడెన్నడు దేవునితో నిరాశపడడు. దేవునితో నిరాశ చెందుట అవిశ్వాసుల అలవాటు. మన దేవుడు علیٰ کل شيءٍ قدير అనగా సర్వశక్తిమంతుడు. పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును చదువుము. నమాజులను అతి శ్రద్ధతో చదువుము. దాని భావమును కూడ అర్థము చేసుకొనుము. తమ భాషలో కూడ దుఆలు చేసుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్‌ను సాధారణ పుస్తకముగా భావించి చదవకుము. దానిని అల్లాహ్ తాలా ప్రవచనమని చదువుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివినట్లే నమాజ్‌ను చదువుము. మీరు చేయవలసిన దుఆలను నమాజ్‌లో చేసుకొనుము. దుఆ నిమములను దృష్టియందుంచుకొనుము. అర్థము చేసుకొంటూ మొత్తం నమాజ్ అనువాదమును చదువుము. నమాజ్‌ను చిలుక వలె చదివినంత వరకు ఒక వ్యక్తి నిజమైన ఏకదైవారాధకుడిగా కాలేడు. ఉన్నత స్థాయికి చేర్చు ప్రభావము అతనిపై పడదు, తట్టు తగలదు. దేవునికి ఎవరు సమానులు లేరని, సాటి లేరని విశ్వసించుము. తమ ఆచరణతో కూడ దీనిని నిరూపించి చూపుము.

మనము దేవునితో తమ సంబంధమును దృఢపరచు అనుగ్రహము మనందరికి అల్లాహ్ తాలా కలిగించుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆగమన ఉద్ధేశమును అర్థము చేసుకొనువారమగు గాక! జమాఅత్‌లో క్రియాశీల, గట్టి భాగమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింపజేయువారమగుదుము గాక! అల్లాహ్ తాలా వరములకు సదా వారసులగుచు పోవుదుము గాక! (ఆమీన్)

---

### 130 వ వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

### 26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్

130 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2025 శుక్ర, శని, ఆదివారములను సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

*(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)*

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఘన కార్యములు

ఉపన్యాసము: హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు.

హుజూర్ గారు ఆలె ఇమ్రాన్ అధ్యాయము యొక్క 191వ సూక్తి నుండి 196 వ సూక్తి వరకు పఠించి, ఈ విధముగా తెలిపిరి. ఈ రోజు మీ ముందు నేను ప్రస్తావించే అంశం, నేను పఠించిన ఈ సూక్తులలో గలదు.

ఈ అంశం జమాఅత్‌తో ఎంతగా ముడిబడి యున్నదనగా, దానిని జీవన్మరణ పోరాటముగా చెప్పుకోవచ్చును. ఈ అంశంను నేను తెల్పినట్లుగా జమాఅత్ సభ్యులు అవగాహన చేసుకున్నచో దేవుని కృపానుసారం ప్రచారంలో మనకు చాలా మేలు కలుగును.

నేను చాలా ఆలోచించాను. చివరికి గ్రహించిన దేమనగా సత్యాన్ని ముక్కలు ముక్కలు చేసి ప్రపంచము ముందు పెట్టినచో దాని ప్రభావం ఒకే కేంద్రీకృతము వలె చూపదు. ఒక్కసారి గమనించండి! ఒకవేళ ఎంతో అందమైన ముక్కును కోసి, ఈ ముక్కు ఎంత అందముగా నున్నదో చూడమని అనినచో దాని అందమును ఎవరు అంగీకరించరు. అదే విధముగా ఒక అందమైన వ్యక్తి చెవిని కోసుకొని వెళ్ళి ఇతరులకు చూపుచు ఈ చెవి ఎంత అందముగా ఉన్నదో చూడుమని తెల్పినచో ఆ చెవి అందమును ఎవరు అంగీకరించరు, కాని అవయవాలన్నీ కలసి ఉన్నచో వాటి ప్రభావం తప్పకుండా హృదయంపై పడును. కావున మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానముల విషయంలో కూడ ఏకాభిప్రాయమును కల్గి యుండాలి. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవం నుండే అవతరింపబడినాడా? లేదా? అనే సత్యాన్ని పరిగణలోకి తీసుకోవాలి.

నేటి వరకు జమాఅత్‌లో ఈ విషయం పట్ల చాలా అశ్రద్ధను కనబర్చడం, నన్ను కలిచివేస్తుంది. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యముల పట్ల విశ్లేషన్మాతకముగా ఏనాడు ఆలోచించలేదు. మిర్జా గారి అవతరణ యొక్క ముఖ్యోద్దేశమేమిటి ? అని ఎంతో మంది ఇతరులను అడుగుటను నేను కనులారా చూసాను.

మిర్జా గారు ఏ కార్యమును చక్కబెట్టారు ? అని ప్రశ్నించినప్పుడు, ప్రశ్నించే వారు సహజముగా ఆధ్యాత్మికముగా కాకుండ ప్రాపంచికముగా ఏదేని బలమైన ఆధారమును కొన్ని సందర్భాలలో ఆశిస్తుంటారు. లేదా మరికొందరు సమయానికి ముందే ఫలితమును తెలుసుకొనుటకు ప్రయత్నిస్తుంటారు. సమయము రాకున్నను ఫలితము ఎలా ఉండును? అని ప్రశ్నించెదరు.

ఏదేని కార్యమునకు ఒక సమయమును నిర్ధారించినప్పుడు, ఆ సమయం రాక ముందే దాని ఫలితమును ఆశించడం పొరపాటు అవును. వాస్తవానికి ఇలా ప్రశ్నించే వారు సహజముగా రెండు రకాల తప్పులు చేస్తుంటారు. అందులో వారు చేసే మొదటి తప్పు ఏమిటనగా వారు ప్రాపంచిక నిదర్శనమును ఆశిస్తుంటారు. ఉదా॥ వారు ఈ విధముగా ప్రశ్నింస్తుంటారు. ముసల్మానుల రాజ్యాలు ఎక్కడెక్కడ స్థాపించబడినాయి?, లేదా ఎంత మంది అవిశ్వాసులను హతమార్చారు?. ఎంత మంది ముస్లిమేతరుల రాజుల రాజ్యాలను ఓడించి స్వాధీనం చేసుకున్నారు?. ఈ విధముగా వారు వెండి, బంగారము లేదా శవాల గుట్టను చూడదల్చుకున్నారు. రెండవ పొరపాటు ఏమిటనగా వారు సమయం కాని సమయంలో ఫలితాలను ఆశిస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ కార్యమును సాధించినాడని మేము వారిని విశ్వసించాలని ప్రశ్నించేవారితో మేము తెల్పునది ఏమనగా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే అవతార పురుషులు, ప్రవక్తలు కారు. వారి అలైహిస్సలాం కన్న ముందు కొన్ని వేల మంది అవతార పురుషులు ఈ ప్రపంచములోకి వచ్చారు. వారి అవతరణ గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంధాలలో పేర్కొనడం జరిగినది. సుమారు 24 మంది పేర్లు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవు. అందులో ఇద్దరు, ముగ్గురును వీడి మరెవరిపై కూడ ఎలాంటి ధర్మశాసనం అవతరించబడలేదు.

ప్రవక్తలందరి జీవితమును మనము కూలంకుశంగా పరిశీలించినచో ప్రాపంచికముగా మనకు కనిపించని ఎన్నో అతి సూక్ష్మమైన ఆధ్యాత్మిక ప్రభావాలను వారు ఈ ప్రపంచములో వదిలి వెళ్లినట్లు మనకు ఆనవాళ్ళు లభించును. కాని క్షుణ్ణముగా వివేకంతో పరిశీలించినచో వారు ఒక గొప్ప ఆధ్యాత్మిక ఫలితమును చేకూర్చు నిదర్శనమును వదిలి వెళ్ళినారని అర్థమవుతుంది.

వాస్తవానికి ప్రవక్తల ఉదాహరణను చాలా కాలం వరకు వేచి ఉండి ఒక్కసారిగా కురిసే వర్షంను పోలినట్లుగా ఉండునని చెప్పుకోబడును. వర్షాలు లేనిచో కాళ్ళు చేతులు పగులుతుంటాయి, చెట్లు, మొక్కలు ఎండిపోతుంటాయి. కాని వర్షం కురియగానే స్వయంగా చేతులు సున్నితముగా తయారవుతుంటాయి. పచ్చదనం మొలకెత్తుతుంది. ఎన్నో చిత్ర విచిత్రాలు మనకు కనివిందు చేయును.

కావున ఫలాన ప్రవక్త ఆరంభకాలంలో ఏ కార్యమును చక్కబెట్టెనని ప్రశ్నించడం చాలా సున్నితమైన అంశం. విశ్వాసులు చాలా క్షుణ్ణముగా ఈ విషయాలపై అవగాహనను పెంచుకోవాలి. ఒకవేళ ఒక ప్రవక్త ఆరంభ సమయంలో ఒక వ్యక్తికి ప్రాపంచిక నిదర్శనము లభించనందున అతడు ఆ ప్రవక్తను తిరస్కరించినచో, అతి పెద్ద మార్పు, విప్లవం కనిపించని పక్షంలో అతడు ప్రవక్తలందరిని విశ్వసించడం వీడాలి. ఎందుకనగా ఒకవేళ అతని ప్రామాణికము సరైనదే అయినచో గత ప్రవక్తలను కూడ వారు పరిశీలించాలి. ఆ విధముగా వారిని కూడ వారు వదిలి వేయవలెను. కాని ముసల్మానులు ప్రవక్తలు సత్యవంతులని విశ్వసించెదరు, కావున ప్రవక్తల జీవితంను పరిశీలించి నప్పుడు అతి సూక్ష్మముగా పరిశీలించవలెను.

ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కార్యములను నేను మీ ముందు ప్రస్తావించెదను. కాని వీటికన్న ముందు గుర్తుంచుకోవలసిన మరో విషయము ఏమిటనగా ప్రవక్తల ఆధ్యాత్మిక కర్తవ్యమే వారి ముఖ్య కార్యము. వాటిని గూర్చి నేను ఏమి ప్రస్తావించను. ఎందుకనగా ఒకవేళ నేను ఆధ్యాత్మిక కార్యమును ప్రస్తావించినచో ఒక అహ్మదియేతరుడు అది కేవలం మీ వాగ్దానము మాత్రమే, మేము ఎలా దానిని విశ్వసించగలమని ప్రశ్నించవచ్చును. ఉదా॥ ప్రవక్త యొక్క ముఖ్యోద్దేశము దైవంతో మానవున్ని అనుసంధానం చేయడం. కావున మిర్జా గారు తమను విశ్వసించే వారిని అల్లాహ్‌తో అనుసంధానం చేసినారని నేను ప్రకటించినచో దానిని మేము ఎలా విశ్వసించగలమని ఒక అహ్మది యేతరుడు ప్రశ్నించవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను విశ్వసించని వారు ఈ అంశంను ఏ విధముగా స్వీకరించగలరు. అందువలన నేను ఆయా ప్రస్తావనలను వీడుచున్నాను. కాని ఇతరులు స్వీకరించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ముఖ్యమైన అంశాలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ కార్యము


హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రథమ కార్యము మేమనగా, ఒక ప్రవక్త దేవుని నిదర్శనమును అతని సర్వ సుగుణాల ఆధారముగా నిరూపించును. ఈ కార్యములో ప్రవక్తలందరు భాగస్వాములే, దేవుడు గోప్యతను పాటించును. ప్రవక్తలు అతని లక్షణాల ద్వారనే అతని ఉనికికి నిదర్శనమును ప్రదర్శించెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన సమయంలో దేవుడు కూడ ప్రజల దుష్ట కర్మల వలన గోప్యమైపోయేను. ప్రజలతో ఏ మాత్రము సత్యానుబంధము లేనంతగా గోప్యమైనాడు.

హజ్రత్ మిర్జాగారు నిదర్శనమును ప్రదర్శిస్తూ, దేవున్ని తన పూర్తి గుణగణాలతో ప్రపంచమునకు పరిచయం చేసాడు. ఉదా॥ హజ్రత్ గారికి వారి అవతరణ ప్రారంభ కాలంలో ఒక దైవవాణి అందించడం జరిగినది. అదేమనగా "ప్రపంచమునకు ఒక భయపెట్టు వాడు వచ్చెను, ప్రపంచము అతనిని స్వీకరించలేదు, కాని దైవం అతనిని స్వీకరించినది, ఎంతో గొప్ప నిదర్శనాలతో అతని సత్యాన్ని బహిర్గతము చేయును".

తన చుట్టు ప్రక్కల వారికి కూడ తన గూర్చి తెలియని కాలంలో హజ్రత్ మిర్జా గారు ఈ దైవవాణిని ప్రచురించిరి.

ఇందులో ఎంత గొప్ప నిదర్శనము తెలుపబడినదో మీరే చూడండి, ఒక మానవుడు మరో మానవునిపై గల నమ్మకంతో ఇంత గొప్ప ఉపాయమును రచించ గలడా ?. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు పూర్వమే ఈ దైవవాణి అవతరించినది. ఇందులో ఒక భవిష్యవాణి కూడ గలదు. అదేమనగా వారు అలైహిస్సలాం జీవించే యుందురు, అవతార పురుషుడనని వాగ్దానము కూడ చేయుదురు. ఇందులో గల రెండవ భవిష్యవాణి ఏమిటనగా

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

వారు అవతార పురుషుడనని ప్రకటించుకోగానే ప్రజలు వారి అలైహిస్సలాం ని తిరస్కరించెదరు. మూడవ భవిష్యవాణి ఏమిటనగా, ప్రజలు కేవలం తిరస్కరించడమే గాకుండా చాలా పెద్ద ఎత్తున దాడులు కూడ చేయుదురు. నాలుగవ భవిష్యవాణి ఏమిటనగా దైవం వారి దాడులను అడ్డుకొనును. దాడులు చేయు వారిని శిక్షించును. ఐదవ భవిష్యవాణి ఏమిటనగా చివరికి వారి సత్యత బహిర్గతమును.

సమయం కన్న ముందు, అది కూడ బాహ్య పరిస్థితులన్ని వారికి భిన్నముగా ఉన్న సమయంలో దైవవాణిని ప్రకటించడం సాధారణ విషయం కాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రారంభము నుండే ఆరోగ్యపరంగా చాలా బలహీనులు. కొన్ని సందర్భాలలో వారి అనారోగ్య స్థితిని చూసి వారి చుట్టు ప్రక్కల కుర్చున్న వారు హుజూర్ గారు చనిపోయారని భావించేవారు. అయినా కూడ వారు అవతారులుగా ప్రకటించు కొందురని, ప్రజలు వారిని తిరస్కరించి, వ్యతిరేకించెదరని ముందుగానే తెలుపటం అందరికి సాధ్యము కాదు.

వ్యతిరేకత మాటల వరకే పరిమితమై ఉండాలి. కాని హజ్రత్ మిర్జా గారి విషయంలో వ్యతిరేకతను గూర్చి అల్లాహ్ తాలా మూడవ భవిష్యవాణిలో తెలుపడం జరిగినది. ఆ వ్యతిరేకతను అడ్డు కోవడం కోసం అల్లాహ్ తాలాయే స్వయముగా ఎదురుకొనుటకు సిద్దముగా ఉండును. అనగా అత్యంత భయంకరమైన వ్యతిరేకతై ఉండవచ్చును. ఎన్నో రకాలుగా ఉండవచ్చును. ఎన్నో వర్గాల వారి నుండి ఈ వ్యతిరేకత ఎదురవును. దీని ద్వారా తెలిసినదేమనగా శత్రువులు కూడ చాలా పెద్ద ఎత్తున వ్యతిరేక కార్యక్రమాలను నిర్వహించెదరు. ఎన్నో రకాలుగా దాడులు చేయుదురు. అందుకు భిన్నముగా అల్లాహ్ తాలా వారికి తగిన రీతిలోనే సమాధానములు ఇచ్చును. చివరకి వ్యతిరేకులు వారి అలైహిస్సలాం పై ఎన్నో రకాలుగా దాడులు చేసిరి. ఈ వ్యతిరేకత ఎంతగా పేరిగినదనగా ఒక ప్రక్క ప్రభుత్వం వారి అలైహిస్సలాంని బందించి జైలులో పెట్టుటకు సిద్దము కాగా, మరో ప్రక్క అధికార దాహం కల్గిన మౌల్వీలు, ముల్లాలు వారి అలైహిస్సలాంని చుట్టు ముట్టి హతమార్చాలనే పన్నాగాలు వేయసాగిరి. సాధారణ ముస్లింలు కూడ వారి అలైహిస్సలాం పట్ల సానుభూతిని చూపించలేక పోయిరి. వారి అలైహిస్సలాంకి వ్యతిరేకముగా ఎత్తులు వేయసాగిరి. హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, ఇతర ధర్మాల వారందరు కలసి వారిని హతమార్చాలని వారి శక్తి సామర్ధ్యాల వరకు ప్రయత్నించిరి. వారిని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నారు. వారిపై నిందలు మోపసాగిరి. వారి గౌరవ మర్యాదలు, కీర్తి, ప్రతిష్టలు, వారి దైవభీతి, పావనమైన జీవితంపై, వారి మంచి తనం, న్యాసముపై ఆరోపనలు చేయసాగిరి. అయినా కూడ చివరికి వ్యతిరేకులు వారి ప్రయత్నంలో విఫలమైనారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గౌరవం పెరుగుతూ పోయినది. నాలుగవ భవిష్యవాణి ఏమిటనగా వారి దాడులకు, ప్రతి దాడులు అల్లాహ్‌తాలా చేయును. చివరికి ఆ విధముగానే జరిగినవి. ఎవరు ఏవిధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దాడులు చేసిరో వారిని అల్లాహ్‌తాలా ఆ విధమైన దాడులతోనే పట్టుకొనెను. ఐదవ భవిష్యవాణిలో అల్లాహ్ తాలా స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను నిరూపించుతానని పేర్కొనెను. అందుకు నిదర్శనముగా మనము ఈ జల్సాను చెప్పుకోవచ్చును. నేడు ప్రపంచములో వారిని విశ్వసించేవారు అధిక సంఖ్యలో గలరు. అమెరికా, ఆఫ్రికా, యూరప్, ఆసియా వంటి ఖండాలలోని అనేక దేశాలలో అహ్మదీయులు గలరు. నేడు ప్రపంచములో అహ్మదీయులు అల్ప సంఖ్యాకులుగా ఉన్నా కూడ అతి సల్ప ప్రయత్నముతోనే వారు అమెరికా వాసులను ముస్లింలుగా మార్చినంతగా, ప్రపంచములో ఉన్న సమారు 40 కోట్ల (నాటి ప్రకారం) మంది ముస్లింలు వారిని ముస్లింలుగా మార్చలేకపోవడం ఆశ్చర్యమును కల్గిస్తుంది?. నేడు ఒక అమెరికన్ ముస్లింకు భిన్నముగా వందల సంఖ్యలో అహ్మదీయ అమెరికన్ ముస్లింలు గలరు. అంతేగాకా ప్రపంచములోని కొన్ని దేశాలలో ఉన్న ముస్లింల కన్న అధికముగా అహ్మదీయులు ఒకే ప్రాంతములో నివసిస్తున్నారు. ఇది ఎంత గొప్ప నిదర్శనము. ఇంత భారి స్థాయిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను నిరూపించడం, ఇది నిదర్శనము కాదా?.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై "నేను నీ ప్రచారమును భూమండలపు అంచుల వరకు చేరవేయుదును'' అనే దైవవాణి అవతరించినది.

కావున నేడు ప్రపంచములో చూసినచో అధిక ప్రాంతాలలో అక్కడి ప్రాంతీయులు గాకా కేవలం అహ్మదియులే మనకు కన్పించెదరు. ముస్లింలు మనకు కనబడరు. దీనిని మించి వారి అలైహిస్సలాం ప్రచారం ప్రపంచ నలుమూలలకు చేరినదనడానికి మరో పెద్ద నిదర్శనం ఏమి ఉంటుంది.

అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేసిన పిదప 5 నుండి 7 గురు వ్యక్తులు వాగ్దానములు కూడ చేసిరి. ఉదా॥ జహీరుద్దీన్, అబ్దుల్లతీఫ్, మౌల్వీ ముహమ్మద్ యార్, అబ్దుల్లా తిమ్మాపూరి, నభి బక్ష్, వీరు తమను గూర్చి తాము ప్రచారం చేసుకున్న అవతారులు, వీరే గాకా చిన్న చితక స్థాయిలో కూడ అవతారులమని వాగ్దానము చేసినవారు చాలా మంది గలరు. కాని వారిలో ఎవ్వరిని వ్యతిరేకించ లేదు. వారికి ఇలాంటి స్థాయి లభించలేదు. అసత్య వాగ్దానము చేసేవారికి వ్యతిరేకత ఉండదని అలా వారు నిలబడి చూపిరి. అయినా కూడ వారు మిర్జా గారిని వ్యతిరేకిస్తున్నారు, కావున వారు సత్యవంతులు కారని నిర్ధారిస్తున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని వేల భావిష్యవాణులు గలవు. వాటిని వారి గ్రంధాలలో పేర్కొనిరి. మొత్తానికి అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా తన లక్షణాలను బహిర్గత పర్చినాడు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి**
**రెండవ కార్యము**

అవతార పురుషులు కార్యచరణను నిర్వహించు ఒక సంఘమును ఏర్పాటు చేస్తారు. మన జమాఅత్ యొక్క బలహీనతలు ఆర్థిక పరంగా, సంఖ్యా పరంగా మనకు కనిపించును. కాని అందుకు భిన్నముగా వారు నిర్వహించే విశ్వత కార్యచరణను చూసినచో, జమాఅత్ అహ్మదియ్య చేస్తున్న సేవలను మరే జాతి చేయలేరని వారు స్వీకరించకుండా ఉండలేరు. కార్యాచరణను కొనసాగించు జమాఅత్ కేవలం అహ్మదియ్య జమాఅతే అని అహ్మదియేతరులు పత్రికలలో ఆవేధనను వ్యక్త పరుస్తుంటారు. రష్యా, ఫ్రాన్స్, హాలెండ్, ఆస్ట్రేలియా, అమెరికా, ఇంగ్లాండ్ మొ॥ దేశాలలో మన జమాఅత్ పరంగా ఇస్లాం ప్రచారం కొనసాగుచున్నది. హిందువులలో కూడ ధనవంతులు గలరు. ఒకవేళ వారు చందా ఇవ్వదలచినచో మన అహ్మదీయులందరు కలసి సంవత్సారమునకు చెల్లించు చందాను కేవలం వారిలో ఒక్కరే చెల్లించగలరు. ఇలాంటి వారు ఒక్కరిద్దరు మాత్రమే కాదు, చాలా అధిక సంఖ్యలో ఉన్నారు. అయినా కూడ హిందువు లందరు కలసి మల్కాన ప్రాంత వాసులపై దాడి చేసిరి. ఆ సమయంలో మన ముబల్లిఘ్ అక్కడికి చేరుకోగానే వారందరు పారిపోయిరి. ఆ సమయంలో ఢిల్లీలో "సంధి చేసుకుందాము రండి" అనే హిందు ముస్లింల ఒక సమావేశము నిర్వహించబడినది. ఆ సమావేశమును నిర్వహించు వారులో హకీం అజ్మల్ ఖాన్ గారు, డాక్టర్ అన్సారి గారు, మౌల్వీ ముహమ్మద్ అలి గారు, మౌల్వీ అబుల్ కలాం ఆజాద్ గారు ముస్లింల వైపు ప్రాతినిధ్యం వహించగా, శ్రద్ధా నంద్ వంటి మొ॥గు వారు హిందుల వైపు నుండి ప్రాతినిధ్యం వహించిరి. మనపట్ల ముస్లిం పండితుల (ఉలమాల) ధోరణి ఎల్లప్పుడు ఒకేలా ఉంటుంది. అందుకే నిర్వాహకులు మనలను కూడ ఆహ్వానించ దలచగా అహ్మదీయులు ఎందుకు మనమే సందికి సంబంధించిన నిబంధనలను వ్రాసుకుందామని ముస్లిం పండితులు (ఉలమాలు) సమాధానం ఇచ్చిరి. అందుకు శ్రద్ధానంద్ గారు అహ్మదీయులు కూడ ఈ ప్రాంతములో సేవలందిస్తున్నారు కావున వారిని కూడ ఆహ్వానించినచో బాగుటుందని తెల్పిరి. ఫలితముగా నా తరపున ఒక ప్రతినిధిని పంపమని హకీం అజ్మల్ ఖాన్, డాక్టర్ అన్సారి, మౌలానా అబుల్ కాలం ఆజాద్ ల నుండి నాకు టెలిగ్రామ్ వచ్చినది. అందుకు నేను మన వారిలో కొందరిని ఆ సమావేశమునకు పంపుతూ, సంధి చేసుకునే సమయంలో మల్కాన వారిని గూర్చిన ప్రస్తావన తప్పకుండా వచ్చును, అప్పుడు హిందువులు హిందువలే, ముస్లింలు ముస్లింలవలే జీవనం కొనసాగించెదరు కావున ఈ విషయంలో చర్చించ వలసిన అవసరం లేదని హిందువులు సమాధానం ఇచ్చెదరు. ఆ సమయంలో మీరు హిందువులు 20 వేల మల్కానులను మత భ్రష్టులను చేసారు, కావున మమ్ము 20 వేల మంది మల్కానులను కల్మాను చదువుకోనిచ్చే అవకాశమును కల్పించుము. అప్పుడే ఆ నిబంధనలను మేము అంగీకరించి సందికి ఒప్పుకొందుము, లేనిచో ఒక మల్కాన కూడ కల్మా చదువకుండా మిగిలినచో మేము అక్కడి నుండి వెళ్ళిపోమని సమాధానం ఇవ్వమని నేను మన వారికి నచ్చజెప్పి పంపినాను. ఆ తరువాత మన వారు సమావేశంలో చేరుకోగానే ముందుగా ఈ విధముగానే వారు ప్రశ్నించడం ప్రారంభించిరి. నేను తెల్పినట్లుగానే వారు సమాధానంను ఇచ్చుచుండిరి. దాంతో మౌల్వీలు అహ్మదీయులతో మాకు పనేమిటి, వారి వదిలి వేయండి, మన ఇరు వర్గాలు కలసి సంధి కుదుర్చుకుందాము రండని హిందువులను మౌల్వీలు ప్రేరేపించ

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చొవలెను.'' అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

సాగిరి. దాంతో శ్రద్ధానంద్ గారు మీరు 5 పదుల సంఖ్యలో ఉన్నా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కాని అక్కడ ఒక్క అహ్మదీయుడు ఉన్నా కూడ ఈ సంధి కుదురదని, అహ్మదీయులను ముందుగా ఆ ప్రాంతము నుండి వెడలగొట్టుము. ఆ తరువాతయే సంధి గూర్చి ఆలోచించెదమని సమాధానం ఇచ్చెను.

మొత్తానికి అహ్మదీయుల కార్యదీక్షత గూర్చి అహ్మదియ్యత్‌ను స్వీకరించని వారికి, ఇస్లాం శ్రతువులకు కూడ తెలిసిపోయినది. దైవానుగ్రహం వలన ధార్మిక ప్రపంచములో మన జమాఅత్ ఒక చెరగని ముద్రను వేసుకున్నది. దాంతో ప్రపంచీకులందరు జమాఅత్ పట్ల భయము కల్గియున్నారు. ఇదంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ వలనే సాధ్యమైనది. వారి ఈ కార్య దీక్షతను ఎవరు కూడ తిరస్కరించలేరు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి**
**మూడవ కార్యము**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మూడవ కార్యమేమనగా, అల్లాహ్ తాలా యొక్క లక్షణాలను గూర్చి ప్రజలలో గల విభిన్న కథనాలను వారు సంస్కరించి వాస్తవమును ప్రపంచము ముందు ఆధారలతో నిరూపించిరి. ధార్మిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత గల ఉనికి కేవలం దైవానిదే. అయినా కూడ అతని ఉనికిని గూర్చియే ముసల్మానులలో మరియు ఇతర ధర్మాల వారిలో అనేక రకాల అంధవిశ్వాసములు గలవు. వివేకం స్వీకరించని ఎన్నో విషయాలను వారు ప్రస్తావించడం జరుగుతుంది, వాటి వలన ప్రజలు దేవుని వాస్తవ ఉనికినే విశ్వసించలేక పోవుచున్నారు. ఈ దురదృష్ట వాతావరణమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

అల్లాహ్ తాలాను గూర్చి ఈ తప్పుడు కథనాలు వ్యాపించడం జరిగినది. (1) ప్రత్యక్ష మరియు పరోక్ష అన్యారాధనలలో ప్రజలు మునిగిపోయారు. (2) కొందరు ఏకముగా అల్లాహ్ తాలా శక్తులను గూర్చి అవి పరిమితమైన శక్తులుగా భావించుచుండిరి. అతడు సర్వశక్తి వంతుడనే విషయమును వారు అంగీకరించ లేక పోవుచున్నారు. అంతేగాకా యంత్రాలు నడిచిన విధముగానే దేవుని ద్వారా ఈ ప్రపంచ కార్యములు నడుస్తున్నాయని భావించుచుండిరి. (3) మరి కొందరు ఏకముగా ఈ విశ్వము స్వయంగా ఏర్పడినది. ఇది చాలా పురాతనమైనదని విశ్వసించు చుండిరి. దేవుని పని కేవలం కలపడం, విడగొట్టడం మాత్రమే, అంతకు మించి ప్రపంచముతో అతనికి ఎలాంటి సంబంధము లేదని కూడ వారు భావిస్తుండిరి. కొందరు ముస్లింలు కూడ వారి ఈ ఆలోచనలకు బలైపోయిరి. (4) కొందరు ఏకముగా దేవుని కరుణా స్వభావంనే తిరస్కరించుచుండిరి. అందుకే వారు దేవునిలో కరుణా స్వభావం లేదు, ఒక వేళ ఉన్నచో అది న్యాయ బద్ధతకు వ్యతిరేకమైనదని ప్రచారం చేయుచుండిరి. (5) మరి కొందరు దైవ మహాత్యములను పనికి మాలినవిగా పరిగణించుచుండిరి. వారు దేవుని మహాత్యములను కేవలం కొన్ని వేల సంవత్సారాల వరకే పరిమితము చేసారు. అంతేగాకా దేవుని శక్తులన్ని కేవలం ఆ పరిమిత సంవత్సారాల వరకే పని చేస్తాయని విశ్వసించడం ప్రారంభించారు. ఒకవేళ ఈ విశ్వాసము కొన్ని లక్షల సంవత్సారాల క్రితం ఏర్పడినదని తెల్పినచో ఆ విషయమును విశ్వసించెదరు కాని దేవుని శక్తులను మాత్రం ఆ పరిమిత వ్యవధి వరకే భావించుచుండిరి. (6) మరి కొందరు దేవుని మహిమలను తప్పుగా చిత్రీకరించుచు, దేవుడు అబద్ధము ఆడునని, దొంగతనం చేయునని, ఒకవేళ అలా చేయడని తెల్పినచో అలా అయినచో దేవుడు సర్వ శక్తిమంతుడు కాదని విశ్వసించేవారు కూడ ఈ ప్రపంచములో గలరు. (7) మరి కొందరు దేవుడు సృష్టి ధర్మమును ప్రారంభించిన తరువాత నిరుపయోగముగానే ఉంటాడని భావించసాగిరి. అందువలనే ప్రార్థించడం వృధా అని ప్రచారం చేస్తుంటారు. ఒకసారి దేవుని సృష్టి ధర్మము ప్రారంభమైన పిదప ఫలాన కార్యము ఆ విధముగా జరుగవలెనని నిశ్చయించు కున్నచో అలాగే జరుగును, కాని దుఆలు చేయడం వలన ఏం ప్రయోజనం చేకూరుతుందని ప్రశ్నించెదరు. దుఆల వలన ఆ సృష్టి ధర్మములో ఎలాంటి మార్పు సంభవించదు. (8) అంతేగాకా దేవుడు ఇన్ని లక్షణాలను కల్గి యున్నప్పుడు వాటినన్నింటిని ఒకేసారి ఏవిధముగా కార్యరూపంలో దాల్చుననే విషయం ఏ ఒక్కరికి కూడ అర్థం కాకుండ ఉండెను. కఠినంగా శిక్షించే లక్షణము, అనుగ్రహించు లక్షణములు గల దేవుడు, ఏ విధముగా ఒకే సమయంలో ఈ రెండు లక్షణములను ప్రదర్శించగలడని అర్థం చేసుకోలేక పోవుచుండిరి. అంతేగాక వారు మానవునిలో క్రోధం, లోభితనం ఉన్నవనినచో విశ్వసించెదము కాని, దేవునిలో క్రోధం, కరుణ రెండు ఎలా ఉండునో అర్థం కావడం లేదని వారు ఉదాహరణలు ఇవ్వసాగిరి. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా రెండు భిన్నమైన గుణాలను ఒకే చోట ప్రస్తావించబడడం వలన వారు ఆశ్చర్యమునకు గురి అవుచుండిరి. (9) కొందరు, దైవం అన్ని చోట్ల, అన్ని వస్తువులలో ఉన్నాడని ప్రచారం చేయగా, మరి కొందరు మాత్రం కేవలం దేవుడు ఒక ఆస్థానంపై కూర్చొని యున్నాడు. దానిపై నుండే అధికారమును చెలాయించునని తెలుపుచున్నారు. (10) దేవుని గూర్చి ఎవరికి శ్రద్ధ లేకుండెను. అయినా కూడ ఎవరి గృహమైన లేదా భవనమైన నిర్మానుష్యంగా ఉన్నచో ఆయా చోట్లలో కేవలం దేవుడే ఉన్నాడని, లేదా ఏ వ్యక్తి వద్దనైన ఏమియు లేకున్నచో అప్పుడు కేవలం అతని వద్ద దేవుడు ఒక్కడే ఉన్నాడని నమ్మడం ప్రారంభించారు. దీని అర్థం దేవుడు కేవలం ఒంటరిగానే ఉంటాడని భావిస్తున్నారు. దేవుని ప్రేమను పొందాలనే ఆలోచన, అభిమానం రెండు కనుమరుగై పోయాయి. జిన్నాతులు, దెయ్యాలతో కలుసుకోవడాలు, చేత బడులు, పూజలు పురస్కారాల వైపు ఆసక్తిని కల్గి యుండిరి గాని, దేవుని ప్రీతిని పొందాలనే ఆలోచన మాత్రం ఏ ఒక్కరికి లేకుండెను.

ఈ విభేధాల కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి, ఈ దుష్కార్యముల నుండి ధర్మమును పరిశుద్ధ పరిచిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దేవుని ఉనికి విషయంలో ఒక ప్రత్యేక కార్యమును చేసి చూపిరి. అదేమనగా, ప్రజల శ్రద్ధను దేవుని వైపు మళ్ళించెను. వారిలో దేవుని స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను స్థిరపర్చిరి. కొన్ని లక్షల మందిని దేవుని ప్రీతిని పొందువారిగా తీర్చిదిద్దిరి. వారిని గూర్చి తెలియని వారి శ్రద్ధను కూడ వారు దేవుని వైపు మళ్ళించిరి. వారి వాగ్దానమునకు పూర్వంలో వారిలో ఈ శ్రద్ధ ఏ మాత్రం లేకుండెను.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**
**నాలుగవ కార్యము**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిచూపిన నాలుగవ కార్యము ఏమనగా వారు పవిత్ర ఖుర్ఆన్ యొక్క వాస్తవికతను బహిర్గతపర్చిరి. ఈ దైవ గ్రంధమును గూర్చి ప్రజలలో ఉద్భవించిన తప్పుడు ఆలోచనలను వారు ఖండించిరి. దైవవాణిని గూర్చి ఎన్నో అనుమానాలు ప్రజలలో కలుగసాగెను. ప్రజలలో రేకెత్తిన ఆలోచనలు ఈ విధముగా గలవు.. (1) దైవవాణి దేవుని నుండి లేదా దెయ్యం నుండి అవతరించును. (2) దైవవాణి కేవలం ప్రవక్తలపై మాత్రమే అవతరించును. (3)దైవ వాణి పదాలలో కాకుండ కేవలం హృదయంలో ఉన్న కాంతి వలనే గ్రహించిన విజ్ఞానాన్నే దైవవాణి అంటారు. (4) మరి కొందరు ఏకముగా దైవవాణి, స్వప్నములు రెండు మేథస్సుతో ప్రభావితమై ఉన్నవే. (5) మరికొందరు పదాలలో దైవవాణి అవతరించినచో దాని అర్థం వారి మేథస్సు వృద్ధి చెందినదని భావం. (6) మరి కొందరు దైవవాణి ముగిసినదని ఇకపై ఎవ్వరిపై అవతరించదనే తప్పుడు ఆలోచనలను కూడ కల్గి యున్నారు. ఈ విధమైన మరికొన్ని అంశాలలో వారు ధార్మిక సిద్ధాంతాలకు భిన్నమైన కథనాలను ప్రచారం చేసిరి. వాటినన్నింటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సవరించిరి.

(హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనల ఆధారముగా ఆకాశవాణిలోని రకాలను గూర్చి వివరిస్తు ఇలా తెల్పిరి: ఆకాశవాణి రెండు రకాలుగా ఉండును, ఒకటి సత్యవాణి , రెండవది అసత్యవాణి. ఇందులో కూడ రెండు రకాలు గలవు. ఒకటి దైవవాణి, రెండవది దెయ్యపు వాణి. దైవవాణిలో వారు (అ) ఎన్నో రకాలను పేర్కొనిరి. ఉ దా॥ ప్రవక్తలపై అవతరించు సందేశం, దైవజనులపై అవతరించు సందేశము, విశ్వాసులపై అవతరించు సందేశం, అవిశ్వాసులపై అవతరించు సందేశం, ప్రతి ఛాయగా అవతరించు సందేశం. మొ॥నవి. అదే విధముగా దెయ్యపు వాణిలలో కూడ రకాలు గలవు. మనో వాంచల వలన కల్గే వాణి, వివేకవంతులకు కల్గే వాణి, మేథస్సు మలినము కావడం వలన కల్గే వాణి, అంతేగాకా మేథస్సు మలినము కావడం వలన వచ్చే స్వప్నాలు, కోరికలు, ఆకాంక్షలు మొ॥నవి వాటిని గూర్చి వివరించిరి.)

**పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి గల తప్పుడు ఆలోచనలను దూరం చేయడం**

దైవగ్రంథాలలో ప్రత్యేకించి పవిత్ర ఖుర్ఆన్‌పైనే అధికముగా తప్పుడు ఆలోచనలు ప్రజలలో వ్యాపించాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటిని కూడ దూరం చేసిరి.

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 11 SEP 2025, Issue No - 37

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

(1) ఉదా॥ కొందరు పవిత్ర ఖుర్‌ఆన్ లో మార్పులు, చేర్పులు జరిగినవని, కొన్ని భాగాలు ప్రచురించబడలేదని తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి. వాటిని కూడ హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దూరం చేసిరి.

(2) రెండవ తప్పుడు ప్రచారం పవిత్ర ఖుర్‌ఆన్ గూర్చి ఏమి జరిగినదనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక భాగము ఆచరణ యోగ్యము కాదని భావించుచుండిరి. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందుకు సమాధానంను చాలా వివేకంతో ఇచ్చిరి. వారు ఏ ఏ సూక్తులను ఆచరణయోగ్యము కాదని ప్రచారము చేయసాగిరో వాటి వాస్తవికతను గూర్చి హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడమర్చి తెల్పిరి. ఫలితముగా శత్రువులు కూడ ఆ వాస్తవమును ఎంతో ఆశ్చర్యముతో స్వీకరించిరి. ఈ విధముగా వారు నిరూపించిన ఆధారముగా చివరికి పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఏ సూక్తి కూడ రద్దుచేయబడినది కాదని విమర్శకులు కూడ అంగీకరించిరి.

(3) పవిత్ర ఖుర్‌ఆన్ విషయంలో ప్రజలలో ప్రచారము జరిగిన మూడవ తప్పిదము ఏమిటనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లోని వాస్తవాలన్ని గత కాలంలోనే పూర్తి అయినవి. భవిష్యత్తును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏమిలేదని ఆలోచించసాగిరి. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి రచనల ఆధారముగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములు కేవలం గతం వరకే పరిమితము కావు. నేడు కూడ ఆ గ్రంథము నుండి ఎన్నోవిషయాలు బహిర్గత మవుచున్నవి. ఇక ముందు కూడ బహిర్గతమవునని నిరూపించిరి.

(4) ప్రజలకు కల్గిన నాలుగవ పొరపాటు ఏమిటనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల విషయాలు క్రమబద్ధముగా లేవు. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి పొరపాటును కూడ సవరించిరి.

(5) ముస్లింలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్ లోని భావాలు సరిగా లేవని, అవి పదే పదే పేర్కొనబడ్డాయనే ఆలోచనలు కల్గినవి. అందుకు హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అలా అనవసరముగా పదే పదే ఒకే అంశం పేర్కొనబడలేదని నిరూపించిరి.

(6) పవిత్ర ఖుర్‌ఆన్ గుణపాఠం నేర్పడం కొరకే గత ప్రవక్తల స్మృతులను పేర్కొనడం జరిగినదని ముస్లింలు భావించుచుండిరి. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవి కేవలం గుణపాఠం కొరకే పేర్కొనబడలేదని వాటిలో కూడ ముస్లిం సమాజాన్ని గూర్చి భవిష్యవాణులు గలవని నిరూపించిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో వాక్యాల రూపంలో పేర్కొనినట్లుగానే రాబోయే కాలంలో అలాంటి సంఘటణలు ఎదురవుతాయని అందుకు వారి ఘటణలను ఎంచుకొని తెలుపడం జరిగినదని తేల్చి చెప్పిరి.

(7) ముస్లింలలో, ముస్లిమేతరులలో ఇరువురిలో కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాక్యలన్ని చరిత్రకు భిన్నముగా ఉన్నవని సందేహాలు కలిగినవి.

అందుకు హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా సర్వజ్ఞానుడని, అతడు వివరించిన విషయాలే సత్యవంతమైనవని ప్రపంచానికి తేల్చి చెప్పిరి.

(8) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కొన్ని సంధర్భాలలో అతి చిన్న విషయాలను గూర్చి తెలుపడం జరిగినది. అలా తెలుపడం వలన మానవుని విజ్ఞాన, వివేకములు, మేథస్సు యొక్క పెరుగుదలలో నష్టము వాటిల్లునని ప్రజలు అభిప్రాయం పడుచుండిరి.

హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఏ విషయమును కూడ వృధాగా తెలుపలేదు. ప్రతి విషయం ఎంతో ప్రావీణ్యతతో కూడిన విషయములని నిరూపించిరి.

(9) మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల వాగ్దానాలు చాలా వరకు నిరాధారమైనవని, వాటిని ఆధారాలతో నిరూపించలేమని తప్పుడు ప్రచారం చేయుచుండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తాలా యొక్క గ్రంథమని, అందులో పేర్కొనబడిన విషయాలన్నింటిపై విశ్వాసంను కల్గి యుంటామని ప్రకటించు కుంటారు. అందులో అవసరం రాని విషయాలు ఎన్నో ఉన్నాయని వాటిని మేము ఎలా విశ్వసించగలమని తెల్పుచుంటారు. కాని హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన వాగ్దానములన్నియు ఆధారాలతో కూడినవేనని, అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ తన ప్రతి వాగ్ధానమునకు ఒక ఆధారమును తానే స్వయముగా చూపునని, ఈ వ్యత్యాసమే పవిత్ర ఖుర్‌ఆన్ మరియు ఇతర ధార్మిక గ్రంధాలకు గలవని తెల్పిరి.

(10) ప్రజలు నమ్మకాన్ని కల్గిన విషయాలను పవిత్ర ఖుర్‌ఆన్ రద్దు చేస్తుంది, ప్రజల ఆలోచనలకు అందని విషయాలను వివరిస్తుందని ప్రజలు తమ అభిప్రాయమును కల్గి యుండిరి. వారి ఈ చెడు అభిప్రాయమును కూడ వారు అలైహిస్సలాం దూరం చేసిరి. అంతేగాకా పవిత్ర ఖురాన్ ఒక్కటే దేవుని కార్యములను, మానవ స్వభావంను గూర్చి చాలా విపులీకరంగా వివరిస్తుందని, వాటి ప్రాముఖ్యతను వెల్లడిస్తుందని తెల్పిరి. అంతేగాకా దైవ గ్రంథములో పేర్కొనబడిన విషయాలు మానవుని స్వభావంలో ఆది నుండే ఉన్నాయని కూడ ఆధారాలతో నిరూపించిరి. కావున పవిత్ర ఖుర్‌ఆన్ వివేకవంతమైన విషయాలను ఖండిస్తుందనేది అవాస్తవము. దేవుని వాక్యములు, దేవుని కర్మలు ఏనాడు భిన్నముగా ఉండవు.

(11) పవిత్ర ఖుర్‌ఆన్‌ను విశ్లేషించడంలో చాలా వరకు పొరపాట్లు చేసిరి. వారు విశ్లేషించుటకు ఏర్పాటు చేసుకున్న నిబంధనలు ఊహకందని రీతిలో గలవు.

(12) పవిత్ర ఖుర్‌ఆన్ హదీసులపై ఆధారడి యున్నదని ప్రజలు ఒక తప్పుడు నమ్మకాన్ని కల్గి యుండిరి. అంతేగాకా హదీసులు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను రద్దు చేయగలవని కూడ విశ్వాసాన్ని కల్గి యున్నారు. హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ తప్పిదమును వారు ఇలా దూరం చేసిరి: “పవిత్ర ఖుర్‌ఆన్ న్యాయధికారి. హదీసులు ఖుర్‌ఆన్‌కు అనుగుణముగా ఉండును. పవిత్ర ఖుర్‌ఆన్‌కు అనుకూలంగా ఉన్న హదీసులనే మేము విశ్వసించెదము. అలా లేనిచో మేము వాటిని అంగీకరించము. అంతేగాకా హదీసులు కూడ సృష్టి ధర్మానికి అనుకూలంగా ఉన్నప్పుడే మేము వాటిని విశ్వసించెదము. ఎందుకనగా దేవుని కర్మలు మరియు అతని వాక్యములలో ఏనాడు విభేదాలు ఉండవు.

(13) పవిత్ర ఖుర్‌ఆన్‌లో కేవలం పెద్ద పెద్ద విషయాలను గూర్చియే వివరించడం జరిగినది. గుణగణాలు, జీవనశైలినిగూర్చిన సమాజపు విషయాలు ఏమియు ఇందులో లేకుండెను. అందుకు హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ ఒక సంపూర్ణ గ్రంథమని, అందులో ఆధ్యాత్మికత, ప్రాపంచిక, జీవనశైలి, రాజకీయం, గుణగణాలు అన్నింటిని గూర్చి, ఆధ్యాత్మిక ఎదుగుదలకు కావలసిన మార్గాలన్నియు అందులో ఉన్నాయని, వాటన్నింటిని నేను మీకు చూపెదనని కూడ వారు తెల్పిరి.

(14) పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు కేవలం తాత్కలికమైనవే, అవి నాటి అరబ్బుల స్థితిగతులను ఉద్దేశించి బోధింపబడినవి. కావున నేటి కాలానికి అనుగుణముగా వాటిని మార్చుకోవాలని కొందరు తప్పుడు అభిప్రాయాలను కల్గి యుండిరి.

హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఆలోచనలను అన్నింటిని ఖండించిరి. పైగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల బోధనలు సరైనవని, అవి తాత్కాలికము కావని, ఆ గ్రంథము తెలుపే విషయాలు వివిధ సమయాలకు అనుగుణంగా ఆదేశాలుగా భావించవలెనని వారు అలైహిస్సలాం తెల్పిరి.

(15) పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం ఒక శాసన గ్రంధము వలె భావించుచుండిరి. రోజు వారి కార్యక్రమాలకు అనువైనదిగా భావించలేకుండిరి. ఫలితముగా దాని పారాయణం వైపు గాని, లేక దాని అర్ధంను గ్రహించుట వైపు ప్రజలలో శ్రద్ధ తగ్గిపోయినది. అంతేగాకా అందమైన ఒక గుడ్డ సంచిలో పవిత్ర ఖుర్‌ఆన్‌ను మడిచిపెట్టి జాగ్రతగా దాచుకోవడం. లేదా కేవలం పదాలను మాత్రమే చదువుకొనుచు సంతోషించడం మాత్రమే జరుగుచున్నవి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను బోధించడమే మానివేసిరి. చివరికి ఆ దైవగ్రంధపు అనువాదమును కూడ చదువే వారు లేకుండిరి. అనువాదము కొరకు విశ్లేషణలే ఆధారము. కాని ఆ కాలంలో కేవలం హ‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారే పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఖ్యాతిని పవిత్ర ఖుర్‌ఆన్‌కు అందించిరి. అనువాదమును కూడ పఠించాలని వారు పదే పదే సూచించిరి. వారి కన్నా ముందు పవిత్ర ఖుర్‌ఆన్‌ను కేవలం న్యాయస్థానాలలో ప్రమాణం చేయుటకే ఉపయోగించు చుండిరి. లేదా మరణించిన వారిపై పఠించేవారు. లేదా ఒక అందమైన తొడుగును తొడిగి పరిశుభ్రముగా అలమారిలో భద్రపరిచేవారు.

కవులు అల్లాహ్ తాలాపై, హ‌జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని పొగుడుతు ఎన్నో కవితలు వ్రాసారు, కాని పవిత్ర ఖుర్‌ఆన్‌ను పొగుడుతు ఒక్క కవిత్వం కూడ రాయలేకపోవడం ఆశ్చర్యమును కల్గించడం లేదా?. కేవలం హ‌జ్రత్ మిర్జా గారే మెట్టమొదట పవిత్ర ఖుర్‌ఆన్‌ను గూర్చి ఒక పద్యమును వ్రాసిరి.

జమాలో హుస్నె ఖుర్‌ఆఁ నూరే జాఁ నె ముసల్మాఁ హై,
ఖమర్ హై చాంద్ ఔరోఁకా, హమారా చాంద్ ఖుర్‌ఆఁ హై.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz